RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 174 బుధవారం, అక్టోబర్ 29 2025, పేజీలు - 8 వెల : 3/-




## సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల

# పరిస్థితిపై సీఎం సమీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 28:** తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి.సీఆర్ పాటిల్ లేఖపై చర్చ.అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై ఈరోజు జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన



అంశాలను అధికారులకు వివరించారు సీఎం. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి%ొా% ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

## కబ్జాల చెర వీడిన 1.27 ఎకరాల పార్కు

# హైడ్రా విముక్తి



**హైదరాబాద్, అక్టోబర్ 28:** అక్రమ కట్టడాలు కూల్చేవేతే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా.. ఆ దిశగా దూసుకుపోతుంది. మంగళవారం నగరంలో వేర్వేరు చోట్ల ఆక్రమణల తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కమిషనర్ రంగనాథ్ పరిశీలించా రు. ఆయన ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారు.రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కు కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించింది. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని గ్రహించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది.శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చెందినవారు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయించారు. పేదల అవసరాల కోసం కేటాయించబడిన ఈ లే ఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన ప్లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజా వాణిలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసింది.

# రైతులకు గుడ్ న్యూస్

## ఎరువులపై కిషన్‌రెడ్డి కీలక ప్రకటన

**ఢిల్లీ, అక్టోబరు 28):** ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి(మంగళవారం) పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం దిశగా. గత 11 ఏళ్లుగా చేపడుతున్న కార్యక్రమా ల్లో భాగంగా.. ఇవాళ కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరల భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ ) అమలు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి .అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు కిషన్‌రెడ్డి .ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్పేట్, మోనో అల్యూమినియం ఫాస్పేట్, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్పేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్పేట్, పొటాష్ డెరైవ్డ్ మొలాసెస్ , అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు(న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ) అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి.ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. %చీదీూ%లో భాగంగా.. 2025 - 2026 రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీ



లకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి కరోనా సమయంలో అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ.. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, దీని ప్రభావం రైతులపై పడకుండా.. ఆ భారాన్ని కేంద్రమే భరించిందని స్పష్టం చేశారు. దీంతో.. రూ.1,350లకే.. 50 కేజీల %ఋూ్రా% బస్తా రైతుకు అందిందని వివరించారు. ఆ తర్వాత కూడా.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ధర పెరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కరోనానంతర పరిస్థితుల్లోనూ, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా.. ఎరువుల తయారీ కంపెనీలపై ఆర్థికభారాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తోందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి .

## మొంథా తుపాన్ ఎఫెక్ట్

## హైదరాబాద్‌లో వర్షం



**హైదరాబాద్, అక్టోబరు 28:** తెలుగు రాష్ట్రాల పై మొంథా తుపాన్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. తుపాన్ ప్రభావంతో ఏపీతో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం మధ్యా హ్నం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాం తాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, జర్నలిస్ట్ కాలనీ, ఖైరతా బాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్‌లో భారీ వర్షం పడింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమ యం అయిపోయాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. మంచిర్యాల, పెద్ద పల్లి, జయశంకర్ భూపా లపల్లి, హనుమ కొండ, వరంగల్, మహబూ బాబాద్, నల్గొం డ, సూర్యాపేట జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. భీం, జగిత్యాల సిద్దిపేట్, యాదాద్రి భువనగిరి, నాగర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# హరీష్ రావు తండ్రికి

## రేవంత్, కేసీఆర్ సంతాపం


**హైదరాబాద్:** మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థింస్తున్నట్లు పేర్కొన్నారు. హరీష్ రావు కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని



స్మరించుకుని, వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీష్ రావు కు ఫోన్ చేసి పరామర్శించిన కేసీఆర్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరికాసేపట్లో వారి నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, తన సోదరిని, కుటుంబ సభ్యులను కేసీఆర్ ఓదార్చనున్నారు.మాజీ మంత్రి హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతికి జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంతాపం వ్యక్తం చేశారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. హరీశ్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు కవిత ప్రకటించారు.

## జూబ్లీహిల్స్ బై పోల్‌కు సర్వం సిద్ధం127

# పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా 127 పోలింగ్ కేంద్రాల్లో 407 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో పోలింగ్ బూత్‌కి నాలుగు చొప్పున 1,628 బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల అధికారులు సిద్ధం చేశారు. అదనంగా 20 శాతం బ్యాలెట్ యూనిట్లను సిద్ధంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికలో భాగంగా 509 కంట్రోల్ యూనిట్లు, 509 వీవీ ప్యాట్లు సిద్ధం చేశారు. ఇప్పటికే ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తై పోయిందన్నారు.ఇక జూబ్లీహిల్స్ బై పోల్ నేపథ్యంలో నేడు నియోజకవర్గానికి కేంద్ర బలగాలు రానున్నాయి. ఏడు కంపెనీల కేంద్ర బలగాలతో పాటు 1600 మంది లోకల్ పోలీసులతో భారీ బందోబస్తు కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు అభ్యర్థులు చేసిన ఖర్చుల రిజిస్టర్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులకు చూపించాలని ఆదేశించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక బీఆర్ఎస్ తరపున ఆయన సతీమణి మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ తరపున దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. నిరుద్యోగుల తరపున మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆస్మా కూడా పోటీలో ఉన్నారు. నవంబర్ 11వ తేదీన ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది.

## మూసీ అభివృద్ధిలో మరో కీలక అడుగు



**హైదరాబాద్:** మూసీ అభివృద్ధి, పునరుజ్జీవాన్నిరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందులో భాగంగా మూసీ అభివృద్ధికి సంబంధించి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్ఆర్డీసీఎల్‌కు 734.07 ఎకరాల భూమిని కేటాయి స్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పలు ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిన భూములను ఇప్పుడు మూసీ కార్పొరేషన్‌కు అప్పగించారు. హిమాయత్‌సాగర్, బుద్వేల్, రాజేంద్రనగర్, శంషాబాద్ ప్రాంతాల భూములను మూసీకి బదలాయించింది. టీఈఈఆర్ఎల్, ఐఐపీహెచ్, వాలంతరి వంటి సంస్థలకు కేటాయించిన భూములతో పాటు, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో హెచ్ఎండీఏ లేఅవుట్ కోసం కేటాయించిన భూమిని కూడా మూసీ ప్రాజెక్టు కోసం బదలాయించారు.అలాగే ఏడీబీతో రూ.4,100 కోట్ల రుణ ఒప్పందాన్ని పూర్తి చేసింది. మూసీ ప్రాజెక్ట్ కోసం కేంద్రం సూత్రపాయ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. మూసీ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్‌ను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. నవంబర్‌లో డీపీఆర్‌ను కేంద్రానికి పంపే యోచనలో ఉన్నట్లు సమాచారం. భూములు కోల్పోయిన సంస్థలకు ఫ్యూచర్ సిటీలో ప్రత్యామ్నాయ భూమి కేటాయింపులకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది .మూసీ నది ప్రక్షాళన కోసం ప్రభుత్వం గతంలో భారీగా నిధులు విడుదల చేసిన విషయం తెలిసిందే. దాదాపు రూ.375 కోట్ల నిధులు కేటాయిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నదీ పరివాహక ప్రాంతాల్లో అనధికారిక నిర్మాణాలను తొలగించడంతో పాటు నదిలో పేరుకుపోయిన చెత్తను కూడా శుభ్రం చేసే పనులు ఇప్పటికే జరుగుతున్నాయి. మూసీ పునరుజ్జీవం 55 కిలోమీటర్ల మేర దూరం చేయాల్సి ఉండగా, రెండు వైపులా కలిపి 110 కి.మీ మేర అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా నదికి రెండు వైపులా రోడ్లు, సైకి ల్ ట్రాక్‌లు, పాథ్‌లు, పార్కులు, పచ్చని ప్రదేశాలను ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# మొంథా తుపానుపై

## పిఠాపురంలో అప్రమత్తత



**పిఠాపురం:** మొంథా తుపాను ప్రభావం పిఠాపురం నియోజకవర్గంపై తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, సర్వ సన్నద్ధతతో ఏర్పాట్లు చేశారు. పవన్ కళ్యాణ్ నిరంతరం నివేదికలు విశ్లేషించి అధికారులతో చర్చిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట తదితర తీర ప్రాంత గ్రామాల్లో సహాయక చర్యల పర్యవేక్షణకు గ్రామానికి ఒకరు చొప్పున ప్రత్యేక అధికారులను నియమించారు. 34మంది సభ్యులతో ఒక ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం పిఠాపురం నియోజకవర్గంలో అప్రమత్తంగా ఉంది. 34 బోట్లు సిద్ధం చేశారు. వీరికి తోడుగా 12 మంది సభ్యుల క్విక్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు, 12 మంది గజ ఈతగాళ్ళు ఉన్నారు. పిఠాపురం కేంద్రం గా ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం పని చేస్తోంది.అనుక్షణం అప్రమత్తంకాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో టెలీ కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తూ కాకినాడ జిల్లాలో ఉన్న తుపాను ప్రభావ పరిస్థితులను ఉప ముఖ్యమంత్రి సమీక్షిస్తూ ఉన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంట గంటకు నివేదికలు తీసుకుంటున్నారు. జిల్లాతోపాటు పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.పిఠాపురం నియోజకవర్గంలో 25 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇక్కడి ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్షిస్తుంది.

## కొండకల్ గ్రామ శివారులో ఈనెల 30 నుండి నవంబర్ మూడో తేదీ వరకు విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామ శివారులో ఈనెల 30 నుండి నవంబర్ మూడో తేదీ వరకు మల్లికార్జున స్వామి, భ్రమరాంబ, కొండపోచమ్మ విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాలు జరుగుతున్నాయని దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 3న విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి దేవుని కృపకు పాత్రులు కావాలని వారు ప్రకటనలో కోరారు.ల

## కుషాయిగూడ మెయిన్ రోడ్డు లో వెలగని వీధి దీపాలు పాండు చెక్రిపురం అధ్యక్షులు



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కుషాయిగూడ నుండి ఎస్ వి నగర్ బస్టాప్ వరకు మెయిన్ రోడ్డు పై విధి వెలగడం లేదని, వెంటనే మరమ్మత్తులు చేయించాలని, చెక్రిపురం అధ్యక్షులు గడ్డల పాండు తెలిపారు. చీకట్లో రోడ్డుపై వెళ్ళే ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని పాండు తెలిపారు.

## కీలక ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసకెళ్లనున్న ఎల్వీఎం 3 రాకెట్




**న్యూఢిల్లీ:**భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ) మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎంఎస్-3ని నింగిలోకి పంపనున్నది. ఇండియన్ నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఎల్వీఎం 3 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని నవంబర్ 2న నింగిలోకి మోసుకెళ్లనున్నది. ఏపీలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగాన్ని ఇస్రో చేపట్టనున్నది. ఈ ఉపగ్రహాన్ని జీశాట్ 7ఆర్ అని పిలుస్తుంటారు. ఇది శాటిలైట్‌ను పూర్తిగా భారత సైన్యం అవసరాల కోసం తయారు చేసిన మల్టీ బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్.దీని బరువు దాదాపు 4,400 కిలోల వరకు ఉంటుంది. ఇస్రో తొలిసారిగా భారీ బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టనుండడం విశేషం. ఈ శాటిలైట్ భారత భూభాగంతో పాటు సముద్ర జలాల్లోనూ సేవలందిస్తుందని ఇస్రో తెలిపింది. ఈ శాటిలైట్ 2013లో ప్రయోగించిన జీశాట్ 7 రుక్మిణి స్థానంలో సేవలు అందించబోతున్నది. అడ్వాన్స్‌డ్ పేలోడ్స్‌తో తయారు చేసిన ఈ శాటిలైట్ హిందూ మహాసముద్రంతో పాటు కీలక ప్రాంతాల్లో నేవీ కార్యకలాపాలు కొనసాగించే సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. వాయిస్, డేటా, వీడియో లింక్‌ల కోసం సీ, ఎక్స్‌టెండెడ్ సీ, క్యూ-బ్యాండ్స్‌లో కమ్యూనికేషన్ సేవలు అందుబాటులోకి వస్తాయి.సైనిక అవసరాలతో పాటు మారుమూల ప్రాంతాల్లోని పౌర ఏజెన్సీలకు సైతం మెరుగైన డిజిటల్ సేవలు అందించడంలో జీశాట్ 7ఆర్ ఉపయోగపడనున్నది. ఈ ఉపగ్రహాన్ని రాకెట్‌తో అనుసంధానించి.. ఈ నెల 26న లాంచ్ ప్యాడ్‌పైకి తరలించినట్లు ఇస్రో పేర్కొంది. చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతంగా మూసుకెళ్లిన ఎల్వీఎం 2 రాకెట్‌కు ఇదో ఐదో మిషన్ కానున్నది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది చివరలో ఇస్రో మరో భారీ శాటిలైట్ ప్రయోగం చేపట్టనున్నది. యూఎస్‌కు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ తయారు చేసిన 6.5 టన్నుల బరువున్న బ్లూబర్డ్-6 శాటిలైట్‌ను సైతం ఇదే ఎల్వీఎం 3 రాకెట్ నింగిలోకి మూసుకెళ్లనున్నది. ఇందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని ఇస్రో చైర్మన్ నారాయణన్ తెలిపారు.

## బాధిత కుటుంబలను పరామర్శించిన

### - ప్రజా బంధువు చిట్కూల మహిపాల్ రెడ్డి





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఉమ్మడి తూప్రాన్ మనోహరబాద్ మండలాల్లో ఇటీవలే వివిధ కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయిన పలువురి కుటుంబాలను రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అనుచరుడు ప్రజా బంధువు చిట్కూల మహిపాల్ రెడ్డి మంగళవారం నాడు వారి కుటుంబాలను పరామర్శించాడు. మనోహరబాద్ మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన పోతురాజు ఎల్లయ్య మరణించడం, కొండాపూర్ గ్రామానికి చెందిన యాదయ్య కుటుంబాన్ని అలాగే యావాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి తల్లి శకుంతలమ్మ మరణం పై కుటుంబ సభ్యులను మనోహరబాద్ మండల కేంద్రంలోని పోచమ్మ కల్లకల్ లో గంగిడి లలిత కుటుంబాలను ఆయన పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. వీరి వెంట మహమ్మద్ జావిద్ పాషా పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల అధ్యక్షుడు నత్తి లిదశరథ్





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 28**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం గంగోజిపేట్ గ్రామంలో మంగళవారం వడ్ల కనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు దశరథ్ మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సాహానికి క్వింటాలుకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారులివాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలియన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ సుభాష్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు రామ గౌడ్ మండల మైనార్టీ అధ్యక్షుడు మౌలానా రామచంద్రారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు బాలా గౌడ్ మల్లికార్జున్ గౌడ్ రాజశేఖర్ ప్రభాకర్ గణేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాలర్పించిన అమర వీరులకు నిజమైన నివాళులు

### - తూప్రాన్‌లో 2కే రన్ లో పాల్గొన్న 280 మంది యువకులు : డీఎస్పీనరేందర్ గౌడ్








**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్** :ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపూర్ చౌరస్తా నుండి తూప్రాన్ పెద్ద చెరువు కట్ట వరకు 2కే రన్ నిర్వహించరు ఈ సందర్భంగా మాట్లాడుతూ డీఎస్పీ నరేందర్ గౌడ్, "పోలీసులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టి ప్రజల రక్షణ కోసం శ్రమిస్తున్నామన్నారు, యువత కూడా పోలీసులకు తోడ్పాటు అందించి సమాజ భద్రత, శాంతి, శ్రేయస్సు కోసం కృషి చేయాలి" అని పిలుపు నిచ్చారు.డ్రగ్స్, గుట్కా, జూదం వంటి వ్యసనాల నుంచి దూరంగా ఉండి మంచి పౌరులుగా మారాలని, సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ రంగా కృష్ణ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం అందించాలని యువతకు సూచించారు. 2కే రన్‌లో తూప్రాన్, మనోహరాబాద్, వెల్దుర్తి, శివ్వంపేట మండలాల నుండి సుమారు 300 వందల మంది యువత, పోలీస్ సిబ్బంది, గీతా కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ 2 కే రన్ పోటీలో మొదటి స్థానం లో తూప్రాన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సలక్షన్ గౌడ్,ద్వితీయ స్థానం శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థి మధు తేజ,తృతీయ స్థానం గీతా కాలేజీ విద్యార్థి సాయి తేజ దక్కించుకున్నారు. విజేతలకు డీఎస్పీ నరేందర్ గౌడ్ చేతుల మీదుగా మెమెంటోలు బహుకరించి సన్మానించగా, అన్ని పాల్గొన్న యువతకు మెడల్స్ అలంకరించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగాకృష్ణ, సబ్ డివిజన్ ఎస్ఐ లు శివానందం, సుభాష్ గౌడ్ ,రాజు, పోలీస్ సిబ్బంది యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోండి


### - ఎంపీడీవో వెంకయ్య గౌడ్

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇండ్లను త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులతో వారంతపు సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధి పొందిన ఇందిరమ్మ ఇండ్ల యజమానులు తమ ఇండ్లు త్వరగా కట్టుకోవడానికి సలహాలు, సూచనలు సంబంధిత అధికారులు ఇవ్వాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని తెలిపారు. మండలంలో వివిధ పథకాలలో జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ గిరిరాజు, ఏపీవో నాగభూషణం, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## పుట్టినరోజు సందర్భంగా చందిప్ప మరకత శివలింగానికి పూజలు నిర్వహించిన బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా దంపతులు





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వి. వాసుదేవ్ కన్నా దంపతులు శంకర్ పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలో వెలసిన మరకత శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉంటూ దేశాన్ని పాలించాలని మరకత శివలింగాన్ని కోరుకున్నట్టు తెలిపారు. దుర్గాదేవి ఉత్సవ పంచలోహ విగ్రహాన్ని దేవాలయం వారికి అందించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నామని చెప్పారు. అనంతరం దేవాలయ కమిటీ వారు వాసుదేవ్ కన్నా దంపతులను శాలువాతో సత్కరించి స్వామివారి ఫోటోలు బహుకరించారు. రాజరాజేశ్వరి మాత సమేత మరకత శివాలయం దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, దేవాలయ అర్చకులు, శంకర్ పల్లి పూజారి జోషి రాజేశ్వర్ పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో 2 కే రన్

- పోలీసులకు యువత సహకరించాలి: డీఎస్పీ నరేందర్ గౌడ్
- విజేతలకు బహుమతుల ప్రధానం







**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపూర్ చౌరస్తా నుండి తూప్రాన్ పెద్ద చెరువు కట్ట వరకు 2కే రన్ నిర్వహించరు ఈ సందర్భంగా మాట్లాడుతూ డీఎస్పీ నరేందర్ గౌడ్, "పోలీసులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టి ప్రజల రక్షణ కోసం శ్రమిస్తున్నా మన్నారు, యువత కూడా పోలీసులకు తోడ్పాటు అందించి సమాజ భద్రత, శాంతి, శ్రేయస్సు కోసం కృషి చేయాలి" అని పిలుపు నిచ్చారు.డ్రగ్స్, గుట్కా, జూదం వంటి వ్యసనాల నుంచి దూరంగా ఉండి మంచి పౌరులుగా మారాలని, సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ రంగా కృష్ణ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం అందించాలని యువతకు సూచించారు. 2కే రన్‌లో తూప్రాన్, మనోహరాబాద్, వెల్దుర్తి, శివ్వంపేట మండలాల నుండి సుమారు 300 వందల మంది యువత, పోలీస్ సిబ్బంది, గీతా కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ 2 కే రన్ పోటీలో మొదటి స్థానం లో తూప్రాన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సలక్షన్ గౌడ్,ద్వితీయ స్థానం శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థి మధు తేజ,తృతీయ స్థానం గీతా కాలేజీ విద్యార్థి సాయి తేజ దక్కించుకున్నారు. విజేతలకు డీఎస్పీ నరేందర్ గౌడ్ చేతుల మీదుగా మెమెంటోలు బహుకరించి సన్మానించగా, అన్ని పాల్గొన్న యువతకు మెడల్స్ అలంకరించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగాకృష్ణ, సబ్ డివిజన్ ఎస్ఐ లు శివానందం, సుభాష్ గౌడ్,రాజు, పోలీస్ సిబ్బంది యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపిడిఓ లు



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 28 :** గ్రూప్ –1 నియామకాల లో భాగంగా పెద్దపెల్లి జిల్లాకు కేటాయించిన 3 ఎంపిడిఓలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.గ్రూప్ 1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్ కు చెందిన కంకణాకల శ్రీజా రెడ్డి,609 ర్యాంకు సాధించిన జగిత్యాలకు చెందిన వేముల సుమ లత, 446 ర్యాంకు సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంక లను పెద్దపెల్లి జిల్లా కేడర్ కు కేటాయించడం జరిగింది. కంకణాల శ్రీజ రెడ్డి ను మంథని ఎంపీడీవో గా,వేముల సుమ లతను అంతర్గాం ఎంపీడీవో గా, సాదినేని ప్రియాంక ను కమాన్ పూర్ ఎంపిడిఓ గా కలెక్టర్ కేటాయించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నాగర్ లో ప్రజల ఆరోగ్యమే బిజెపి పార్టీ లక్ష్యం

-జవహర్ నగర్, బాలాజీ నగర్ ప్రధాన రహదారి లో విచ్చలవిడిగా జిహెచ్ఎంసి చెత్త లారీలు





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నాగర్ బిజెపి పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో జవహర్ నాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైదులుని మరియు ట్రాఫిక్ సి ఐ శివశంకర్ ని కలిసి జవహర్ నాగర్ ప్రజలు ఎదుర్కొంటున్న జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ చెత్త లారీల పైన కంప్లైంట్ చేయడం జరిగింది.ఈ విషయంపై వెంటనే స్పందించిన పోలీసు అధికారులు జవహర్ నాగర్ ప్రజల సమస్య దృష్టిలో ఉంచుకుని ఈరోజు నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాలాజీ నాగర్ ప్రధాన రహదారి గుండా చెత్త లారీలు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.ప్రజల జీవితాలతో చెలగాటం ఆడలని చూస్తే జి హెచ్ ఎం సి చెత్త లారీల విషయంలో త్వరలోనే జవహర్ నగర్ కమాన్ దగ్గర టెంట్ వేసుకొని కూర్చుంటామని ఈ బీజేపీ పార్టీ పశ్చిమ శాఖ అద్యక్షులు కమలాకర్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ లో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు మరాఠి బాబు, బీజేవైఎం మాజీ అధ్యక్షులు రామ్ నాయక్, బిజెపి ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, బిజెపి కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు మెటా కొత్త సెక్యూరిటీ ఫీచర్



సోషల్ మీడియా కంపెనీ మెటా ఆన్‌లైన్ మోసాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవేర్నెస్ టూల్స్‌ను ప్రారంభించింది. ప్రత్యేకంగా సైబర్ మోసాల బారి నుంచి వినియోగదారులను రక్షించడమే లక్ష్యంగా వీటిని తీసుకువచ్చింది. చూజర్లు ఇప్పుడు వాట్సాప్‌లో తెలియని వ్యక్తితో తమ స్క్రీన్‌ను షేర్ చేసిన సమయంలో వార్నింగ్ మెస్సేజ్ వస్తుందని మెటా కంపెనీ పేర్కొంది. చాలా మంది స్కామర్స్ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి సున్నితమైన సమాచారాన్ని తస్కరిస్తారని కంపెనీ చెబుతున్నది. ఈ కొత్త టూల్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి యూజర్లకు హెచ్చరికలు చేస్తుంది. మెసెంజర్‌లో ఏఐ ఆధారిత స్కామ్ డిటెక్షన్ సిస్టమ్ ప్రస్తుతం మెటా పరీక్షిస్తోంది. అనుమానాస్పద మెస్సేజ్‌లు వస్తే.. యూజర్‌ను హెచ్చరిస్తుంది.అవసరమైతే చాట్‌ను ఏఐ స్కానింగ్ కోసం పంపే అవకాశం ఉంటుంది. అదనంగా, పాస్‌కీస్ ఫీచర్‌ను ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్‌లకు సైతం జోడించొచ్చు. దాంతో యూజర్ల ఫింగర్‌ప్రింట్, ఫేస్, పిన్ ఐడీలను భద్రంగా ఉంచుకోవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలోని 'సెక్యూరిటీ చెకప్' ఫీచర్ ఇప్పుడు యూజర్ల తమ అకౌంట్ సెక్యూరిటీ సెట్టింగ్స్‌ను సమీక్షించుకోవడానికి అనుమతిస్తుంది మెటా పేర్కొంటున్నది. వాట్సాప్‌లో 'ప్రైవసీ చెకప్' యూజర్లు వారిని గ్రూప్‌లకు ఎవరు చేర్పించాలో నిర్ణయించడంలోనూ సహాయపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్థంలో మయన్మార్, లావోస్, కంబోడియా, యూఏఈ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మిలియన్లకుపైగా స్కామ్ అకౌంటర్లను బ్లాక్ చేసినట్లు మెటా వెల్లడించింది. కస్టమర్ సపోర్ట్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న 21వేలకుపైగా ఫేక్ పేజీలు, అకౌంట్లను తొలగించామని చెప్పింది.


# శ్రీనివాస్ నాగర్ కాలనీ నూతన కమిటీ కి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అద్యక్షులు దశరథ అద్వర్యం లో సన్మానం





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం లోని శ్రీనివాస్ నాగర్ కాలనీలో నూతనగా ఎన్నుకోబడినా కమిటీ అద్యక్షులు గా నాగు,కార్యదర్శులుగా సద్గుణ చారి, చంద్ర రెడ్డి, కోశాధికారులు గా కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మరియు ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ కి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు దశరథ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది అని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్య క్షులు దశరథ్ తెలిపారు. కాలనీ అభివృద్ధి కి అధికారులకు మధ్య వారధి ఈ కాలనీ కమిటీ,. ప్రతి సమస్యని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం దిశగా ముందుకు వెళ్లడమే కాలనీ అసో సియేషన్ అని దశరథ్ అన్నారు. కాలనీ నూతన కమిటీ కి సహా య సహకారం అందించేందుకు మా సీనియర్ సిటిజన్ అసో సియేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని దశరథ తెలిపారు.

## సౌర వ్యవస్థలోకి కుప్పకూలిపోకుండా భూమిని రక్షించిన గురుడు



**న్యూఢిల్లీ:** భూమి గింగిరాలు తిరుగుతూ సౌర వ్యవస్థలోకి ) కుప్పకూలిపోకుండా గురు గ్రహం కాపాడిందని రైస్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నిర్వహించిన పరిశోధనలో వెల్లడైంది. దీని ప్రకారం.. గ్యాస్ జెయింట్ అయిన గురు గ్రహం ప్రారంభంలో వృద్ధి చెందుతుండటం వల్ల సౌర వ్యవస్థ లోపలివైపునకు గ్యాస్, ధూళి దూసుకెళ్లకుండా అడ్డుకట్ట పడింది. దీంతో ఆ పదార్థం చిట్టచివరికి భూమి, శుక్ర, కుజ గ్రహాలుగా ఏర్పడింది. గురు గ్రహం గురుత్వాకర్షణ శక్తి గ్రహాలు స్థిరత్వం పొందడానికి దోహదపడింది.వలయాలు, ఖాళీలను సృష్టించి, మన సౌర వ్యవస్థ నిర్మాణానికి ఓ రూపాన్ని ఇచ్చింది. శిలా వ్యవస్థలు ఎక్కడ, ఎలా, ఎప్పుడు ఏర్పడాలనే అంశంపై గురు గ్రహం ప్రభావం ఉంది. గురు గ్రహం భూమిని కాపాడటం మాత్రమే కాకుండా, సూర్యుని చుట్టూ ఆవాసయోగ్యమైన ప్రదేశంలో ఉంచింది. ఈ అధ్యయనాన్ని నిర్వహించిన వారిలో ఒకరైన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎర్త్ ఆంద్రీ ఇజిడోరో మాట్లాడుతూ, గురు గ్రహం కేవలం ఓ భారీ గ్రహం మాత్రమే కాదన్నారు. సౌర వ్యవస్థలోని లోపలి భాగం మొత్తానికి ఆర్కిటెక్చర్‌ను అందుబాటులో ఉంచిందని, గురు గ్రహం లేనట్లయితే, నేడు మనకు తెలిసిన భూమి ఉండేది కాదని చెప్పారు.

# బయటపడ్డ పురాతన నాణాలు

- పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ





**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 28** జూలపల్లి మండలం చీమలపేట గ్రామానికి చెందిన తొంటి రాజు తన ఇంటి స్థలమును బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించుచుండగా పురాతన కాలానికి చెందిన 10 నాణాలు బయటపడ్డాయని నమ్మదగిన సమాచారం మేరకు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని వెంటనే మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి, వారితో పాటు చీమల పేట గ్రామానికి వెళ్లి చుట్టుపక్కల వారిని విచారించి, దొరికిన నాణములను రెవెన్యూ వారు పంచనామా నిర్వహించిన అనంతరం స్వాధీనపరచుకున్నారు. ఆ నాణెములను తేలుకుంట గ్రామానికి చెందిన గోల్డ్ స్మిత్ వద్దకు తీసుకువెళ్ళగా పరిశీలించి అవి వెండి, రాగి, ఇత్తడి లోహాలతో చేయబడినవని, అవి 111.50 గ్రాముల బరువు ఉన్నాయని తూకం వేసి తెలిపాడని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. యాంటీకుటీస్ అండ్ ఆర్ట్ ట్రెజర్స్ ఆక్ట్–1972 ప్రకారం పురాతన కాలం నాటి నాణెలుగాని వస్తువులు గాని కలిగి ఉండడం కొనడం అమ్మడం చట్టరీత్యా నేరమని ఏసీపీ తెలిపారు. ఎవరికైనా పురాతన నాణేలుగాని వస్తువులు గాని దొరికినట్లయితే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించి అప్పగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, జూలపల్లి ఎస్ ఐ సనత్ కుమార్ లు పాల్గొన్నారు.

# అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 28:** అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ , విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఉనికికే ప్రమాదం !

ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజాగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు.గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ



చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్లించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్స్ అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్స్ విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదిం చాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి.

# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

- పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల
- మరింతగా తగ్గుతుందన్న అంచనాలు



**హైదరాబాద్,అక్టోబర్28:** దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగుతోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది. మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతుల పై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రా యాలు తొలగిపోయాయని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదపర్లకు కొత్త ఊపునిచ్చింది.

# దూసుకువస్తున్న మొంథా తుఫాన్



- కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో భారీగా ఈదురుగాలులు
- గంటకు 90 నుంచి వంద కి.మీ వేగంతో ప్రచండగాలులు

**విశాఖపట్నం,అక్టోబర్28:** బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపానుగా బలపడింది. ఈ మేరకు విశాఖలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది.గంటకు 15 కి.మీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కదిలిందని తెలిపింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.మీ, కాకినాడకు 270కి.మీ, విశాఖపట్నానికి 340 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందిన మొంథా మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ మైక్‌లలో అనౌన్స్ చేస్తున్నారు.

# కేంద్రానికి దివాళాకోరు విధానం



**ఎల్ఐసి మొత్తాలను ఆదానికి బదలాయించే కుట్ర**

**టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి తదితరుల ఆందోళన**

**విజయవాడ,అక్టోబర్28:** ఎల్ఐసిలోని వేల కోట్ల రూపాయలను అదానీకి అప్పనంగా అప్పగించిన కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రజాధనాన్ని కాపాడాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అమెరికా వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఎల్ఐసి ధనం రూ.33 వేల కోట్లు అదానీ కంపెనీకి చెల్లించేందుకు జరిగిన చర్చల వివరాలు వెలుగులోకి రావడం దేశ ప్రజలను ఆందోళన గురిచేస్తోందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, పోరాటంతోనే హక్కులను, ఆస్తులను కాపాడుకోవచ్చని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ప్రజలను ఒప్పించి ఎల్ఐసిలో ఖాతాదారులుగా మార్చడం ద్వారా సృష్టించిన సంపదపై కార్పొరేట్ల కన్ను పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరిలోనే అదాని గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే ఖాతాదారుల కుగాని, దేశ ప్రజలకుగాని తెలియకుండా కేంద్ర ప్రభుత్వం దొంగచాటు వ్యవహారాలు నడుపుతోందని దుయ్యబట్టారు.

# తిరుమలలో మంచు దుప్పటి

**- ముసురు కమ్ముకోవడంతో భక్తులకు ఇక్కట్లు**

**తిరుమల,అక్టోబర్28:** మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు.పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు



విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదంటూ ప్రకటనలు చేశారు.

# మొంథా తుపాన్‌పై ఆరా రైల్వే మంత్రి కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** మొంథా తుపాన్ అలజడి ప్రభావ ప్రాంతాల్లోని ప్రతి రైల్వే విభాగంలో అత్యవసర నియంత్రణ కేంద్రాలు (వార్ రూమ్స్) తక్షణమే ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు. రైల్వే వ్యవస్థలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని.. అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు వెంటనే చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన స్పష్టం చేశారు. ఈ తుపాన్ తూర్పు తీరంపై ప్రభావం చూపనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం న్యూఢిల్లీలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.తుపాన్ వాస్తవ పరిస్థితులను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. అయితే ఈ తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో ఉంటుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజనుల్లో అవసరమైన సామగ్రి, యంత్ర పరికరాలను ముందుగానే



సిద్ధం చేసుకోనేలా సిబ్బందిని ఆదేశించాలని సూచించారు.ఈ తుపాన్ ప్రభావం కారణంగా ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా రైళ్ల రాకపోకలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే , సౌత్ సెంట్రల్ కోస్ట్ రైల్వే , సౌత్ సెంట్రల్ రైల్వే జోన్లలో అత్యవసర పరిస్థితులపై వెంటనే స్పందించేందుకు తగిన వనరులు, సిబ్బందితోపాటు యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ రక్షణ, ప్రయాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి విభాగం సమన్వయంతో ముందుగానే సిద్ధమై ఉంటే.. ఈ తుపాన్ ప్రభావాన్ని గణనీయంగా తగ్గించ వచ్చునని అభిప్రా యపడ్డారు. రైల్వే వ్యవస్థలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు.

# ఉద్యోగులకు శుభవార్త- 8వ పే కమిషన్‌కు కేంద్రం ఆమోదం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కార్ శుభవార్త చెప్పింది. లక్షలాది మంది ఉద్యోగుల జీతాలు, విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు పెంచేందుకు 8వ వేతన సంఘం ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. దీనికి సుప్రీం కోర్టు విశాంత్ర న్యాయమూర్తి జస్టిస్ రంజన దేశాయ్ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. ఈ కమిషన్ సిఫార్స్‌లతో 50లక్షల మంది కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, 69లక్షల మంది పింఛనుదారులకు ప్రయోజనం కలుగనుందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మరోవైపు రూ.37,952 కోట్ల ఎరువుల రాయితీకి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.ఈ కమిషన్‌కు జస్టిస్ రంజనప్రకాశ్ దేశాయ్ సారథ్యం వహించనుండగా ఐఐఎం బెంగళూరు ఆచార్యుడు పాలుక్‌ఘోష్ తాత్కాలిక సభ్యుడిగా, పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ సభ్య కార్యదర్శిగా ఉంటారు. జస్టిస్ దేశాయ్ కమిషన్ 18నెలల్లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. 8వ వేతన సంఘం సిఫారుసులు జనవరి ఒకటి నుంచి అమలయ్యే అవకాశం ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 7వ వేతన సంఘం 2014 ఫిబ్రవరి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సిఫారుసులు 2016 జనవరి నుంచి అమలు అయ్యాయి.



7వ కమిషన్ 2026తో ముగియనుంది. ఈ క్రమంలోనే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపిన తర్వాత కమిషన్‌ను ఏర్పాటు చేసింది.పదేళ్లకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం, వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. ఆ కమిషన్? చేసిన సిఫారుసులు అమలు చేస్తోంది. దేశంలో సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పింఛనుదారుల వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో వేతన సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవం ణ చేపడుతుంది. 7వ వేతన సంఘం 2014 ఫిబ్రవరి మన్మో హన్ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సిఫారుసులు 2016 జనవరి నుంచి అమలు అయ్యాయి.ఎరువుల రాయితీకి ఆమోదం2025-26 రబీ సీజన్‌కు సంబంధించి ఫాస్పేట్ అండ్ పొటాషియం ఎరువులపై సబ్సిడీ రేట్లను నిర్ణయించే ప్రతిపాదనను కేంద్రం ఆమోదం తెలిపిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఎరువుల రాయితీకి రూ.37,952 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఇది 2025 ఖరీఫ్ సీజన్ కంటే రూ.736 కోట్లు ఎక్కువ అని చెప్పారు. డై అమ్మోనియం ఫాస్ఫేట్ , నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులపై ఆమోదించిన రేట్ల ప్రకారం సబ్సిడీలు అందించనున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు సబ్సిడీతో, సరసమైన ధరలకు ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# బిహార్ ఎలక్షన్స్- ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన మహాగఠ్‌బంధన్

**బిహార్ :**27 మంది రెబల్స్‌పై ఆర్జేడీ వేటుపాట్నా: ఛట్ ఫెస్టివల్ పూర్తికా వడంతో బిహార్ లో ఎన్నికల వేడి ఊపందుకుంది. అన్ని ప్రధాన పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్‌తో సందడి చేస్తున్నాయి. ఇదే సమయంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నేతలపై బహిష్కరణ వేట్లు కూడా పడుతున్నాయి. 27 మంది నాయకులపై ప్రతిపక్ష ఆర్జేడీక్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తూ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించింది.వివిధ నియోజకవర్గాల్లో పలువురు నేతలు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉండటం, పార్టీ నామినీలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్టు వస్తున్న వార్తలతో క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్టు ఆర్జేడీ ప్రధాన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. బహిష్కరణకు గురైన వారిలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు చోటే లాల్‌రాయ్, మమ్మద్ క్రమాన్, మరో నలుగురు మాజీ ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ కూడా ఉన్నారుమహాఘట్‌బంధన్ మేనిఫెస్టోవిపక్ష మహాఘట్‌బంధన్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసేందుకు సిద్ధమైంది. బిహార్ ఎలక్షన్స్- ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన మహాగఠ్‌బంధ న్‌బిహార్ ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా మహాగఠ్‌బంధన్




కూటమి మంగళవారం పట్నాలో తమ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. “తేజస్వి ప్రతిజ్ఞ ప్రాణ్?” పేరుతో విడుదల చేసిన ఈ మేనిఫెస్టోలో- యువత, మహిళలు, రైతులు, పేదలపై వరాల జల్లు కురిపించారు.పట్నాలోని ఓ ప్రముఖ హోటల్?లో మహాగఠ్?బంధన్? మేనిఫెస్టో విడుదల చేశారు. కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్?, కాంగ్రెస్? వామపక్ష పార్టీలతో సహా మహాగఠ్‌బంధన్ కూటమిలోని ప్రముఖ నేతలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీఐపీ నుంచి ముకేశ్ సాహ్నీ, కాంగ్రెస్ నుంచి మదన్‌మోహన్ ఝా, ఐఐపీ నుంచి ఐపీ గుప్తా, మాలే నుంచి దీపాంకర్ భట్టాచార్య, సీపీఐ నుంచి రామ్‌నరేష్ పాండే మొదలైనవారు ఉన్నారు.వరాల జల్లుమహాగఠ్‌బంధన్ కూటమి తమ మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించింది. బిహార్?లోని ప్రతి ఇంటికి ప్రభుత్వ ఉద్యోగాలు, భూమి లేని కుటుంబాలకు 5 డెసిమల్ భూమి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి కీలక వాగ్దానాలు ఇచ్చారు. ఉద్యోగాలు, ద్రవ్యోల్బణం, విద్య, రైతుల సంక్షేమ వంటి కీలక అంశాలు మేనిఫెస్టోలో చోటుచేసుకోనున్నాయి. మహిళలకు ప్రతినెలా రూ.2.500 ఆర్థిక సాయం, రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్య చికిత్స, భూములేని కుటుంబాలకు 3 నుంచి 5 సెంట్ల భూమి కేటాయించడం వంటి హామీలను ఇవ్వనుంది. బిహార్‌లోని 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# మా బంధం పటిష్ఠం రాహుల్ ఆప్యాయత అమోఘం

**చెన్నై:** డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు పూర్వం సిద్ధాంతపరంగా వేర్వేరు మార్గాల్లో పయనించినా ప్రస్తుతం దేశ సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి ఒకే కూటమిలో కొనసాగుతున్నాయని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్( పేర్కొన్నారు. మతతత్వపార్టీ బీజేపీకి వ్యతిరేకంగా రెండు పార్టీలూ సమైక్యంగా పోరాడుతున్నాయని చెప్పారు. దేశ సంక్షేమం కోసం పాటుపడటమే రెండు పార్టీల ఆశయమని, ఆ ఆశయ సాధన కోసం నిర్విరామంగా పోరాడుతామన్నారు.మంగళవారం ఉదయం అరివాలయం లోని కలైంజర్ అరంగంలో జరిగిన విరుదునగర్ ఈస్ట్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీరాజా చొక్కర్ కుమారుడు శివరాజా శ్రీ రాజా వివాహవేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దేశ సంక్షేమం కోసం ప్రత్యేకించి దేశసమైక్యత కోసం కాంగ్రెస్, డీఎంకే పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని, కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలను ఎన్నడూ మరువలేనన్నారు. రాహుల్ తనను వ్యక్తిగతంగా కలిసినప్పుడు డియర్ బ్రదర్ అనే సంబోధిస్తారని చెప్పారు. దేశ సంక్షే మం కోసం



ప్రత్యేకించి దేశసమైక్యత కోసం కాంగ్రెస్, డీఎంకే పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని, కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలను ఎన్నడూ మరువలేనన్నారు.ానింతవరకూ ఏ పార్టీ నాయకులను సోదరుడని సంబోధించలేదని పేర్కొన్నారు.దంతా తాను ఎందుకు చెబుతున్నానంటే పార్టీల సిద్ధాంతాలకు అతీతంగా, కాంగ్రెస్, డీఎంకే మధ్య విడదీయలేని రాజకీయ అనుబంధంతోపాటు, ఆత్మీయ అనుబంధం కూడా పటిష్ఠంగా ఉందని చెప్పడానికేనని స్టాలిన్ అన్నారు. తన సమక్షంలో ఆదర్శవివాహం చేసుకున్న దంపతులు తమకు పుట్టబోయే బిడ్డలకు తమిళ పేర్లు పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఆదర్శవివాహాలు చట్టబద్ధం కాకముందు కాంగ్రెస్ ఈ వివాహాలను పెద్దగా పట్టించుకోలేదని, 1967 తర్వాత రాష్ట్రంలో డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వివాహాలు చెల్లుబాటు అయ్యేలా కొత్త చట్టమే తీసుకొచ్చారని ఆయన వివరించారు.

# అసలు ఈ ఎలక్ట్రిక్ బస్సులతోనే సమస్య


- ప్రమాదాలు, బ్రేక్‌డౌన్‌లకు అవే కారణం
- రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి

**బెంగళూరు:** ఎలక్ట్రికల్ బస్సులతోనే సమస్య నెలకొందని తరచూ నగరంలో ప్రమాదాలు, బ్రేక్‌డౌన్‌లకు అవే కారణమని రవాణాశాఖ మంత్రి రామలింగారెడతెలిపారు. విధానసౌధలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. యూపీఏ పాలనలో ఎలక్ట్రికల్ బస్సులకు 80శాతం రాయితీ ఇచ్చి కార్పొరేషన్‌లకు అప్పగించేవారన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణను సదరు సంస్థలకే అప్పగించారన్నారు.వారు నియమించినవారే డ్రైవర్లుగా ఉన్నారని, నిర్వహణ లేకపోవడంతో తరచూ బ్రేక్‌డౌన్‌లు అవుతున్నాయన్నారు. ప్రస్తుతం ఎన్‌టీపీసీ 90 బస్సులు, స్విచ్ మొబిలిటీ 300 బస్సులు, టీఎంఎల్ స్మార్ట్‌సిటీ బస్సులు 1031, ఓహెచ్ఎం గ్లోబల్ 251 బస్సులు ఉన్నాయన్నారు. చార్జింగ్‌స్టేషన్‌లు ప్రతిడిపోలోనూ అనుకూలం చేశామన్నారు.



అయినా బస్సులలో సాంకేతిక వైఫల్యాలు, బ్యాటరీ సంబంధిత సమస్యలు, ప్రమాదాల సంఖ్య పెరగడం, బస్సుల నిర్వహణా లోపం, అనుభవం లేని డ్రైవర్లు, బస్సులు నిరంతరం జాప్యం, డ్రైవర్ల కొరత, డ్రైవర్ల ఆందోళన వంటివి వెంటాడుతున్నాయ న్నారు.గతంలో మాదిరిగా కార్పొరేషన్లకు బస్సులను పూర్తిసా ్ధయిలో అప్పగిస్తే పర్యవేక్షణ సముచితంగా ఉంటుందన్నారు. ఇదే విషయమై కేంద్రమంత్రి కుమారస్వామికి ప్రత్యేక లేఖ పంపానన్నారు. బెంగళూరులో అందుబాటులో ఉన్నప్పుడు భేటీ అవుతానన్నారు. ఎలక్ట్రిక్ బస్సు కంపెనీల నిర్వాహకులతోనే పది విడతలకుపైగా ప్రత్యేక సమావేశాలు జరిపామని, అయినా సమస్య పరిష్కారం కాలేదన్నారు

# : ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఎయిరిండియా బస్సు దగ్ధం



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియా బస్సు దగ్ధమైంది. విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎయిర్‌క్రాఫ్ట్ రెస్క్యూ సిబ్బంది, అగ్నిమాక సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేశారు. ట్యాక్సీయింగ్ ఏరియాలో నిలిపి ఉంచిన విమానానికి అత్యంత సమీపంలో ఈ ఘటన జరిగినప్పటికీ ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.గ్రౌండ్ హ్యాండిలర్స్‌కు చెందిన బస్సు మధ్యాహ్నం సమయంలో మంటల్లో చిక్కుకుందని, అయితే ఏఆర్‌ఎఫ్‌ఎఫ్ నిపుణుల బృందం రెండు నిమిషాల్లోనే మంటలను అదుపు చేసిందని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అధికారిక ‘ఎక్స్’ ఖాతాలో తెలియజేసింది. ఘటన సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ఎవరికీ నష్టం జరగలేదని తెలిపింది. విమాన సర్వీసులు యథాప్రకారం నడుస్తున్నాయని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొంది.విజయవాడ విమానాశ్రయంలోనూ.కాగా, ఆంధ్రప్రదేశ్‌లోని గన్నవరం విమానాశ్రయంలోని కస్టమ్స్ అధికారుల గదిలో మంగళవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో సాఫ్ట్‌వేర్ సామగ్రి దెబ్బతింది. మంటలు విస్తరించకుండా అగ్నిమాపక సిబ్బంది వెంటనే మంటలను అదుపుచేసారు. ప్రమాదానికి కారణం వెంటనే తెలియలేదు.

# ఉద్యోగులకు స్వీట్ న్యూస్ భారీగా పెరగనున్న జీతాలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్ దారుల.. జీతాలు, పెన్షన్లు పెంచేందుకు వీలుగా 8వ వేతన సంఘం(8 ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంగళవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్ మీటింగ్ అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. 8వ వేతన సంఘానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ రంజన దేశాయ్ ఈ వేతన సంఘానికి ఛైర్ పర్సన్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు సభ్యులు ఈ కమిటీలో ఉంటారని చెప్పారు.కాగా, ప్రస్తుతం అమల్లో ఉన్న 7వ వేతన సంఘం కాలపరిమితి 2026 సంవత్సరంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త వేతన సవరణలను అమలు చేసేందుకై 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్ర సిద్ధమైంది. దీనిపై జనవరి నెలలోనే కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన కూడా విడుదల చేసింది. కేంద్ర మంత్రులు, మంత్రిత్వ శాఖలు, అధికారులతో చర్చోపచర్చల అనంతరం 8వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ప్రభుత్వం. ఈ కమిషన్ తన నివేదికను 18 నెలల్లో ఇవ్వనుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# ప్రశాంత్ కిషోర్‌కు ఎన్నికల కమిషన్ నోటీసు

**న్యూఢిల్లీ:** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పారీవ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ కు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు షోకాజ్ నోటీసు ఇచ్చింది. బిహార్‌తో పాటు పశ్చిమబెంగాల్ ఓటర్ల జాబితాలోనూ ఆయన పేరు కనిపించడంతో ఈసీ ఈ చర్యలకు దిగింది.బిహార్‌లో రోహటాస్ జిల్లా ససరాంలోని కర్గాహార్ అసెంబ్లీ నియోజవవర్గం రిటర్నింగ్ అధికారి ఈ నోటీసులు పంపారు. కర్గాహార్‌లోని



పోలింగ్ బూత్ నెంబర్ 621లో ఎపిక్ (ఓటర్ ఐడి) నంబర్ 1013123718 కింద ఓటరుగా ఆయన పేరు నమోదైందని, ఇదే సమయంలో పశ్చిమబెంగాల్‌లోని భాబనిపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సెయింట్ హెలెన్ స్కూలు పోలింగ్ బూత్‌లో కూడా ఆయన పేరు నమోదై ఉందని ఆ నోటీసులో రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.ప్రజాప్రాతినిధ్య చట్టం-1950 లోని సెక్షన్ 17 కింద ఒక వ్యక్తి ఒకటికి మించిన నియోజకవర్గాల్లో పేరు నమోదు చేసుకోరాదు. అలా చేసినట్లయితే సెక్షన్ 31 కింద ఏడాది జైలు లేదా జరిమానా.. ఒక్కోసారి రెండూ విధించే అవకాశం ఉంది.రెండు వేర్వేరు రాష్ట్ర ఓటర్ల జాబితాల్లో పేర్ల నమోదుపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ప్రశాంత్ కిషోర్‌ను ఎన్నికల కమిషన్ కోరింది. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నందున ఈసీ నోటీసులపై ప్రశాంత్ కిషోర్ వెంటనే స్పందించలేదు.

# కీలక ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎంఎస్-3ని నింగిలోకి పంపనున్నది. ఇండియన్ నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఎల్‌వీఎం 3 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని నవంబర్ 2న నింగిలోకి మోసుకెళ్లనున్నది. ఏపీలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగాన్ని




ఇస్రో చేపట్టనున్నది. ఈ ఉపగ్రహాన్ని జీశాట్ 7ఆర్ అని పిలుస్తుంటారు. ఇది శాటిలైట్‌ను పూర్తిగా భారత సైన్యం అవసరాల కోసం తయారు చేసిన మల్టీ బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్.దీని బరువు దాదాపు 4,400 కిలోల వరకు ఉంటుంది. ఇస్రో తొలిసారిగా భారీ బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టనుండడం విశేషం. ఈ శాటిలైట్ భారత భూభాగంతో పాటు సముద్ర జలాల్లోనూ సేవలందిస్తుందని ఇస్రో తెలిపింది. ఈ శాటిలైట్ 2013లో ప్రయోగించిన జీశాట్ 7 రుక్మిణి స్థానంలో సేవలు అందించబోతున్నది. అడ్వాన్స్‌డ్ పేలోడ్స్‌తో తయారు చేసిన ఈ శాటిలైట్ హిందూ మహాసముద్రంతో పాటు కీలక ప్రాంతాల్లో నేవీ కార్యకలాపాలు కొనసాగించే సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. వాయిస్, డేటా, వీడియో లింక్‌ల కోసం సీ, ఎక్స్‌టెండెడ్ సీ, క్యూ-బ్యాండ్స్‌లో కమ్యూనికేషన్ సేవలు అందుబాటులోకి వస్తాయి.శాటిలైట్‌ను సైతం ఇదే ఎల్‌వీఎం 3 రాకెట్ నింగిలోకి మూసుకెళ్లనున్నది. ఇందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు.

# సాయంత్రం 5 తర్వాత అన్నీ క్లోజ్: మంత్రి అచ్చెన్నాయుడు



**కోనసీమ, అక్టోబర్ 28:** ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మన చేతిల్లో లేదని. కానీ ప్రజల ప్రాణాలు, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవడం మాత్రం ప్రభుత్వ బాధ్యతని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ. తుపాను పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ... పోలీసు, రెవెన్యూ శాఖలతో అనుసంధానమై పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. తీవ్ర ప్రభావిత ప్రాంతాల్లో రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామని.. సాయంత్రం ఐదు గంటల తర్వాత రోడ్లన్నీ బ్లాక్ చేస్తామని ప్రకటించారు. భవనాలు కలిగిన వారు పేద కుటుంబాలకు తాత్కాలిక ఆశ్రయం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారని చెప్పారు. విద్యుత్ స్తంభాలు, లైన్లు పునరుద్ధరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు.ఎక్కడైనా చెట్లు కూలినా, రహదారులు మూసుకుపోయినా ఎన్డీఆర్ఎఫ్ దళాలు తక్షణమే చర్యలు తీసుకుంటాయని అన్నారు. నర్సాపురం, రాజోలులో తుపాను తీరం తాకే అవకాశం ఉన్న నేపథ్యంలో సాయంత్రం 5 గంటల తర్వాత ప్రజలంతా ఇండ్లకు చేరుకోవాలని సూచించారు. తుపాను సమయంలో ఎవరూ బయటకు రాకూడదని హెచ్చరించారు. ఆహారం, పాలు, త్రాగునీరు అన్ని పునరావాస కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని మంత్రి తెలిపారు. రైతాంగం, ఆక్వా రంగం ఆందోళన చెందవద్దని... నష్టపరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. 'ఇది ఒక విపత్తు.. కానీ మనం కలిసికట్టుగా ఎదుర్కోవాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# దూస్తుకొస్తున్న మొంథా తుపాను అధికారులు అలర్ట్



**అమరావతి, అక్టోబరు 28:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్ర తుపాను గా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 10 కిలోమీటర్ల వేగంతో తుపాను కదిలిందని వెల్లడించారు. ప్రస్తుతానికి మచిలీపట్నాని 110 కిలోమీటర్లు, కాకినాడ కి 190 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 280 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమైందని వివరించారు. ఈ మేరకు ప్రఖర్ జైన్ ఓ ప్రకటన విడుదల చేశారు.(మంగళవారం) రాత్రికి కాకినాడ – మచిలీపట్నం మధ్య తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. తుపాను ఏపీ తీరానికి దగ్గరకు వచ్చే కొద్దీ తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని సూచించారు ప్రఖర్ జైన్.తుపాను నేపథ్యంలో రహదారులపై ఆంక్షలుతుపాను ప్రభావిత జిల్లాల్లో భారీ వర్షాల నేపథ్యంలో రహదారులపై అధికారులు ఆంక్షలు విధించారు. జాతీయ రహదారుల్లో ప్రయాణించే భారీ వాహనాలను ఇవాళ రాత్రి 7 గంటల నుంచి నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. తుపాను ప్రభావిత జిల్లాల కంటే ముందుగానే ఏదైనా సురక్షిత ప్రాంతంలో వాహనాలు నిలిపివేయాలని వాహనదారులకి సూచించారు. తుపాను నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయొద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కోరారు.

# కాంగ్రెస్ నేతలకు షర్మిల పిలుపు



**ఎన్టీఆర్:** మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా మన వంతు సహాయక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంలో నాయకులు ముందు నిలవాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు అందరూ.. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవాలని షర్మిల విజ్ఞప్తి చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో.. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. రహదారులపై నీరు చేరడంతో.. చెరువులను తలపిస్తున్నాయి. పలు కాలనీలకు వరద నీరుతో జలదిగ్బంధం అయ్యాయి. మరోవైపు తుఫాను ప్రభావం ఉన్న ప్రాంతాల ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు.

# గంటకు 12 కి.మీ వేగంతో దూసుకొస్తున్న మొంథా



**అమరావతి, అక్టోబర్ 28:** మొంథా తుపాను ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్ర తుపానుగా బలపడింది. గడిచిన 6 గంటల్లో గంటకు 12 కి.మీ వేగంతో తుపాను కదిలింది. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 160 కి.మీ, కాకినాడకు 240 కి.మీ, విశాఖపట్నానికి 320 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది.(మంగళవారం) రాత్రికి కాకినాడ– మచిలీపట్నం మధ్య తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 90–110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో నేడు శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.

# పత్తి రైతులకు సర్కార్ శుభవార్త



**అమరావతి, అక్టోబర్ 28:** రాష్ట్రంలో పత్తి రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. (బుధవారం) నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు రేపటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.2025–26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ) ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు.స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా (జిన్నింగ్ మిల్లుల ద్వారా) మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# కేడర్ నుంచి లీడర్ వరకు కదలి రండి టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం



**అమరావతి, అక్టోబర్ 28:** మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (మంగళవారం) టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు.ప్రజలను అప్రమత్తం చేయండి.. రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం – కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునక నుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.అదే మా లక్ష్యం.ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు.ప్రజలకు తోడుగా ఉందాం..మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మొంథా తుఫాన్ లోకేశ్ కీలక ఆదేశాలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న మొంథా తుఫాన్ తీవ్రతపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఇతర ఉన్నతాధికారులతో ఆయన భేటీ అయ్యారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ఏ ప్రాంతంలో మొంథా తుఫాన్ తీరం దాటుతోంది.. అనే అంశాలను లోకేశ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని లోకేశ్‌కు అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో నిన్నటి నుంచి వివిధ జిల్లాల్లో కురిసిన వర్షపాతంపై అధికారులను మంత్రి లోకేశ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. తుఫాన్ నేపథ్యంలో.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు లోకేశ్ వెల్లడించారు.మొంథా తుఫాన్ ప్రభావంతో.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా రహదారులు జలమయం అయ్యాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కాలువలు, వాగులు పొంగిపొర్లుతుండటంతో.. పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా.. విద్యుత్తు సరఫరాకు పలు ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడింది. వర్షాలకు భారీ వృక్షాలు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను పర్యవేక్షిస్తుంది.

# తప్పనిసరి అయితేనే బయటకు రండి



**కృష్ణా, అక్టోబర్ 28:** మచిలీపట్నంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కొల్లు రవీంద్రఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉండబోతుందన్నారు. ఈరోజు రాత్రికి తీరం దాటే అవకాశం ఉండటంతో వంద కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులతో భారీ వర్షం కురుస్తోందన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని.. ఇళ్ల నుంచి ఎవరూ బయటికి రావద్దని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ తమకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నారని వెల్లడించారు.అధికారులు, ప్రజా ప్రతినిధులందరూ క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ ప్రజలకు తగిన సూచనలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారని.. అక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా బియ్యంతో పాటు ప్రజలకు 3000 రూపాయల ఆర్థిక సాయం కూడా అందజేస్తున్నామని తెలిపారు. మంత్రి నారా లోకేష్ సీఎంవో నుంచి రాష్ట్రవ్యాప్తంగా తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలిస్తూ అక్కడి నుంచే ఆయా జిల్లాలకు సూచనలు చేస్తున్నారని చెప్పారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని వివరించారు. ప్రజలు కూడా తప్పనిసరి అయితేనే బయటికి రావాలని కోరారు.రెండు రోజులు ఈ భారీ వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని.. నిర్లక్ష్యంతో ఉండి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. పురాతన ఇళ్లు, చెట్లు కింద ఉండవద్దని.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలక ు వినతి చేశారు. కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చినా అధికారులు పునరావాస కేంద్రాలకు తరలిస్తారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# మొంథా తుపాను ఎఫెక్ట్ విశాఖపట్నం నుంచి నడవాల్సిన విమానాలన్నీ రద్దు



**విశాఖపట్నం :** పశ్చిమ బంగాళాఖాతంలో తీవ్ర తుపాను మొంథా ఏపీని వణికిస్తున్నది. తుపాను ప్రభావంతో ఇప్పటికే పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. తుపాను మంగళవారం రాత్రి కాకినాడ తీరంలో తీరం దాటే అవకాశం ఉందని విశాఖపట్నం తుపాను హెచ్చరి కల కేంద్రం అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు వంద కిలోమీటర్లకుపైగా వేగంతో గాలులు వీస్తాయని హెచ్చ రించింది. తుపాను నేపథ్యంలో విశాఖపట్నం నుంచి నడవాల్సిన 32 విమానాలను అధికారులు మంగళవారం రద్దు చేశారు. అక్టోబర్ 27న రెండు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు రద్దు చేసినట్లు విశాఖపట్నం విమానాశ్రయ డైరెక్టర్ ఎన్ పురుషో త్తమన్ తెలిపారు.ప్రాథమికంగా రోజుకు 30 నుంచి 32 వరకు దేశీయ అంతర్జాతీయ విమానాలను నడుస్తాయని. ఏ ప్రాంతంలో మొంథా తుఫాన్ తీరం దాటుతోంది.. అనే అంశాలను లోకేశ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.. వాటన్నింటిని నేడు రద్దు చేశామని తెలిపారు. తుపానుకు ముందు తర్వాత దశ ల్లో ఏఏఐ మార్గదర్శకాల ప్రకారం.. విమానాశ్రయం జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. విజయవాడ విమానాశ్రయంలో 16 విమానాలు రద్దు కాగా..మొంథా తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని లోకేశ్‌కు అధికారులు వివరించారు. ప్రాథమికంగా రోజుకు 30 నుంచి 32 వరకు దేశీయ అంతర్జాతీయ విమానాలను నడుస్తాయని.. వాటన్నింటిని నేడు రద్దు చేశామని తెలిపారు.ఐదింటిని నడిపించారు. విమానాశ్రయ పరిపాలన వివరాల ప్రకారం.. మంగళవారం కార్యకలాపా లను నిలిపివేయాలని నిర్ణయించింది. బుధవారం కార్యకలాపాలకు సంబంధించి సాయంత్రానికి స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. అలాగే, తిరుపతి విమా నాశ్రయంలోనూ నాలుగు విమానాలు రద్దు చేసినట్లు అధికాంులు తెలిపారు. మరో వైపు తుపాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే సైతం భారీగా రైళ్లు రద్దు చేసింది. దాదాపు 120 వరకు రైళ్లను రద్దు చేసినట్లుగా రైల్వే అధికారి ఒకరు వివరించారు.

# తొలి టీ20 భారత తుది జట్టు ఇదే



ఆస్ట్రేలియా, భారత్ మధ్య అక్టోబర్ 29(బుధవారం) నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్‌న( 2026)కు సన్నాహకంగా ఈ సిరీస్‌ను ఉపయోగించుకోవాలని టీమిండియా చూస్తోంది. 5 మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి మ్యాచ్ కాన్‌బెర్రాలోని మనుకా ఓవల్ వేదికగా జరగనుంది. 2-1 తేడాతో వన్డే సిరీస్ కోల్పోయిన టీమిండియా.. పొట్టి సిరీస్ అయినా పట్టాలనే పట్టుదలతో ఉంది.పొట్టి ఫార్మాట్‌లో ఆస్ట్రేలియాపై భారత్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటి వరకు ఆడిన 32 మ్యాచ్‌ల్లో 20 సార్లు గెలుపొందింది. ఆసీస్ కేవలం 11 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధిం చింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో భారత యువ జట్టు ఇదే ఫామ్‌ను కొనసాగించాలని భావిస్తోంది. ఇటీవలి కాలంలో సూపర్ ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లపై అభిమానుల భారీగా అంచనాలు పెట్టు కున్నారు.విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుతంగా రాణిస్తున్నాడు. వన్ డౌన్‌లో తిలక్ వర్మ అదరగొడుతున్నాడు. సంజూ శాంసన్ సక్సెస్ ట్రాక్‌లోనే ఉన్నాడు. గిల్ నుంచి స్థాయికి తగ్గ ఇన్నింగ్స్‌లు బాకీ ఉన్నాయి. శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్లుగా సత్తా చాటుతున్నారు. వరుణ్ చక్రవర్తి పర్వాలేదనపిస్తున్నాడు. బుమ్రా, అర్ష్‌దీప్ రాణిస్తున్నారు. ప్రస్తుతం కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ఫామ్ ఒక్కటే టీమిండియాను కలవరపెడుతుంది. ఈ ఆసీస్ సిరీస్‌లో అయినా లయ అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఇప్పటికే సూర్య ఫామ్‌పై హెడ్ కోచ్ గంభీర్ కూడా స్పందించాడు. ఫామ్ అనేది సమస్యే కాదని స్పష్టం చేశాడు.తొలి టీ20.. భారత జట్టు అంచనా!అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్, శివమ్ దూబే, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా.

# సూర్య ఫామ్ సమస్యే కాదు: గంభీర్



సూర్య కుమార్ యాదవ్. టీమిండియాటీ20 జట్టు కెప్టెన్ అయ్యాక పెద్దగా రాణించలేకపోతున్నాడు. ఇటీవల జరిగిన ఆసియా కప్‌లోనూ నిరాశపరిచాడు. 7 మ్యాచ్‌లు ఆడి కేవలం 72 పరుగులే చేశాడు. అయితే ఈ విషయంపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీం ᷈స్పందించాడు. దూకుడుగా ఆడే క్రమంలో సూర్య త్వరగా ఔటవుతున్నాడని, కాబట్టి అతడి ఫామ్ గురించి ఆందోళన పడటం అనవసరమని అన్నాడు. 'నిజాయితీగా చెప్పాలంటే సూర్య కుమార్ యాదవ్ బ్యాటింగ్ ఫామ్ నన్ను పెద్దగా కలవర పెట్టట్లేదు. ఎందుకంటే డ్రెస్సింగ్ రూంలో మేం దూకుడైన బ్యాటింగ్ శైలికి ప్రణాళిక రూపొందించుకున్నాం. దాన్ని అనుసరించినప్పుడు వైఫల్యాలు కూడా ఎదురవుతుంటాయి. 30 బంతుల్లో 40 పరుగులు చేయడం సూర్యకు తేలికైన విషయం. అలా చేసి కూడా విమర్శలను తప్పించుకునే వెసులుబాటు ఉంది.కానీ మేం అలా చేయాలని అనుకోవడం లేదు. దూకుడుగా ఆడి వైఫల్యం ఎదురైనా అంగీకరించాలని కలసికట్టుగా నిర్ణయం తీసుకున్నాం. ఆసియా కప్‌లో అభిషేక్ శర్మ గొప్పగా ఆడాడు. అతడు ఇదే ఫామ్‌ను ఆస్ట్రేలియాతో సిరీస్‌లోనూ కొనసాగించాలని ఆశిస్తున్నాం. సూర్య కూడా ఫామ్ అందుకుంటే అతడు మరింత బాధ్యత తీసుకుంటాడు. సూర్య మంచి మనిషి. మంచి మనుషులే మెరుగైన నాయకులు అవుతారు. జట్టు తనది. ఆటను గమనించి అతడికి సరైన సలహాలు ఇవ్వడమే నా పని' అని గంభీర్ వివరించాడు.

# శ్రేయస్ ఆరోగ్యం నిలకడగానే ఉంది: సూర్యకుమార్



టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్‌ను అందుకునే క్రమంలో కిందపడిపోయాడు. అతడి పక్కటెముకలు నేలకు బలంగా తాకడంతో అతడి ప్లీహానికి తీవ్ర గాయమైంది. అంతర్గత రక్తస్రావం కావడం వల్ల శ్రేయస్‌ను ఐసీయూలో చేర్చి చికిత్స అందించారు. ఈ నేపథ్యంలో టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్.. శ్రేయస్ గాయంపై కీలక విషయాలు వెల్లడించాడు. 'శ్రేయస్ గాయపడ్డాడని తెలిసిన వెంటనే అతడికి ఫోన్ చేశాను. కానీ మొబైల్ అతడి దగ్గర లేదని తెలిసింది. మళ్లీ వెంటనే ఫిజియో కమలేశ్ జైన్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. పెద్దగా కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పాడు. అయ్యర్‌తో కూడా మాట్లాడించాడు. గత రెండు రోజులుగా అయ్యర్ నాతో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. అతడి ఆరోగ్యం నిలకడగానే ఉంది. కొన్ని రోజులు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండనున్నాడు. ప్రస్తుతం శ్రేయస్ అందరికీ స్పందిస్తున్నాడు. అందరితోనూ మాట్లాడుతున్నాడు. ఇది మంచి విషయం' అని సూర్య వ్యాఖ్యానించాడు. మరోవైపు టీమిండియా ఫిజియోలను బీసీసీఐ చీఫ్ ప్రత్యేకంగా అభినందించారు. వారు వేగంగా స్పందించి ఆసుపత్రికి తరలించడం వల్లే అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పిందని అన్నారు.రీఎంట్రీ అప్పుడేనా..?శ్రేయస్ అయ్యర్‌కు అదృష్టవశాత్తు ప్రాణాపాయం తప్పింది. ప్లీహం గాయం నుంచి పూర్తిగా కోలుకునేందుకు కనీసం మూడు నెలల సమయం పడుతుందని డాక్టర్లు తెలిపారు. దీంతో శ్రేయస్ మైదానంలో బ్యాట్ పట్టేందుకు సుదీర్ఘ సమయమే పట్టనుంది. దీని ప్రకారం ఐపీఎల్ 2026(%ఞూ% 2026)లో శ్రేయస్ మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ముగ్గురు స్పిన్నర్లకు చోటు భారత్‌తో టెస్టు సిరీస్‌కు సఫారీ జట్టు ప్రకటన



జోహన్నెస్‌బర్గ్: వచ్చేనెల 14 నుంచి భారత్‌తో రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడనున్న దక్షిణాఫ్రికా 15 మందితో కూడిన తమ జట్టును ప్రకటించింది. డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచాక ఎడమ కాలిగాయంతో పాకిస్థాన్‌తో జరిగిన టెస్టులకు దూరమైన కెప్టెన్ టెంబా బవుమా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఉపఖండపు పిచ్‌లకు అనుగుణంగా సౌతాఫ్రికా.. ముగ్గురు స్పిన్నర్లను జట్టులో చేర్చింది.స్పిన్ విభాగానికి కేశవ్ మహారాజ్ సారథ్యం వహించనుండగా సెనురన్ ముత్తుస్వామి, సైమన్ హార్మర్ తుది జట్టులో ఉండే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఇక బవుమా రాకతో డేవిడ్ బెడింగ్‌హమ్ జట్టుకు దూరమవ్వగా పాకిస్థాన్ జట్టుతో ఆడిన సభ్యులే భారత్‌తో సిరీస్‌లోనూ ఉన్నారు. నవంబర్ 14-18 మధ్య కోల్‌కతాతో తొలి టెస్టు, 22-26 మధ్య గువహాతితో రెండో టెస్టు జరుగనుంది.సౌతాఫ్రికా జట్టు: బవుమా (కెప్టెన్), బాష్, బ్రెవిస్, టోని డి జోర్జి, జుబైర్ హమ్జా, హార్మర్, యాన్సెన్, మహారాజ్, మార్క్రమ్, మల్డర్, ముత్తుస్వామి, రబాడా, రికెల్టన్, స్టబ్స్, వెరియానె.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ 8వ పే కమిషన్‌కు ఆమోదం




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రంలోని మోదీ సర్కారు శుభవార్త చెప్పింది. 8వ వేతన కమిషన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వేతన కమిషన్‌కు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి రంజనా ప్రకాశ్ దేశాయ్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. కమిషన్‌లో చైర్‌పర్సన్‌తో పాటు సభ్యుడు (పార్ట్‌టైమ్), సభ్య కార్యదర్శి ఉంటారు. ప్రస్తుతం 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగియనున్నది. ఈ క్రమంలో కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ విషయంలో కేంద్ర మంత్రులతో పాటు మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 8వ వేతన సంఘం 18 నెలల్లోగా సిఫా రసలు సమర్పిస్తుందని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్విని వైష్ణ వ్ వెల్లడించారు. కమిషన్ సిఫార్సులు రక్షణ సేవా సిబ్బంది సహా దాదాపు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పెన్షనర్ల వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న జీతం, పింఛన్‌ను ఎంత వరకు పెంచాలో ఈ వేతన సంఘం కేంద్రానికి సిఫారసు చేరస్తుంది. కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేస్తుంది.

# ఈ కార్డు ఉంటే రూ.5 లక్షల వరకూ హాస్పిటల్ ఖర్చులు ఫ్రీ! ఇలా అప్లై చేసుకోండి!




ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన 2025 పథకం అనేది భారత ప్రభు త్వం యొక్క అతిపెద్ద ఆరోగ్య బీమా పథకాలలో ఒకటి. దీన్నే ఆయుష్మాన్ కార్డు అని కూడా అంటారు. ఇది ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుం బాలకు చేయూతనిస్తుంది. ఇందులో భాగంగాఏడాదికి రూ. 5 లక్షల వరకూ హెల్త్ ఇన్సూరెన్స్ లభిస్తుంది. దీనికి అర్హత పొందిన వారికి ప్రభు త్వం గుర్తింపు కార్డుని జారీ చేస్తుంది. అదే ఆయుష్మాన్ కార్డ్. ఈ కార్డు కలిగిన వ్యక్తులు లేదా కుటుంబాలు ఎంప్యానెల్డ్ ఆసుపత్రులలో ఉచిత ఆరోగ్య సేవలను పొందగలుగుతారు. ఈ కార్డు దేశవ్యాప్తంగా ఉన్న ప్రభు త్వ, లిస్టెడ్ ప్రైవేట్ ఆసుపత్రులలో చెల్లుతుంది, ఇక్కడ గుండె జబ్బులు, క్యాన్సర్, డయాలసిస్, శస్త్రచికిత్స వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కూడా ఉచితంగా చేయబడుతుంది. ఎలిజిబిలిటీప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజనకు అందరూ అర్హులు కారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఈ పథకం తీసుకొచ్చారు. ఒకే గదిని కలిగి ఉన్న నివాసాలలో నివసించే కుటుంబాలు. 16 నుండి 59 సంవత్సరాల వయస్సు గల వయోజన పురుష సభ్యుడు లేని కుటుంబాలు. ఎలాంటి సపోర్ట్ లేని దివ్యాంగుల కుటుంబాలు, ఆర్థికంగా వెనుకబడిన షెడ్యూల్డ్ కులాలు లేదా షెడ్యూల్డ్ తెగలకు చెందిన కుటుంబాలు, సొంత భూమిలేని కుటుంబాలు, గృహ కార్మికులు, స్ట్రీట్ వెండర్స్, పారిశుధ్య కార్మికులు, రవాణా కార్మికులు (డ్రైవర్లు, కండక్టర్లు) వంటి వాళ్లు ఈ పథకానికి అర్హులు. అదేవిధంగా 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లందరికీ వారి సామాజిక-ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ఈ పథకం వర్తిస్తుంది.అప్లికేషన్ ప్రాసెస్ముందుగా అధికారిక ఆయుష్మాన్ భారత్ పోర్టల్(కు వెళ్లాలి.అక్కడ ప్రాథమిక వివరాలను నమోదు చేయడం ద్వారా మీకు ఎలిజిబిలిటీ ఉందో లేదో చెక్ చేయొచ్చు. ఒకవేళ ఎలిజిబుల్ అయితే వెంటనే కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎంప్యానెల్డ్ ఆసుపత్రులు లేదా కామన్ సర్వీస్ సెంటర్‌లను సందర్శించాలి. అప్లికేషన్ ప్రాసెస్ ను పూర్తి చేయడానికి ఆధార్ కార్డ్ లేదా రేషన్ కార్డ్ వంటి అవసరమైన గుర్తింపు పత్రాలను తీసుకెళ్లాలి.

# పోస్టాఫీసులో సూపర్ స్కీమ్




రిటైర్‌మెంట్ తర్వాత ఆర్థిక భద్రత గురించి ఆందోళన చెందుతున్న సీనియర్ సిటిజన్లకు పోస్ట్ ఆఫీస్ ఒక అద్భుతమైన పథకాన్ని అందిస్తోంది. జీతం ఆగిపోయినా, ఖర్చులు అలాగే ఉండే ఈ సమయంలో నెలవారీ స్థిర ఆదాయాన్ని అందించే ఈ పథకం పేరు సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్. రిటైర్‌మెంట్ తర్వాత వచ్చిన డబ్బును పెట్టుబడి పెట్టడానికి ఈ పథకం ఒక నమ్మకమైన, సురక్షితమైన మార్గంగా ఉంది.అధిక వడ్డీ రేటుప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా 8.2 శాతం చొప్పున ఆకర్షణీయమైన వడ్డీ రేటు లభిస్తుం ది. కేవలం రూ. 1,000 పెట్టుబడితో ఈ పథకంలో ఖాతాను తెరవవ చ్చు. ఈ పథకంలో గరిష్టంగా రూ. 30 లక్షలు వరకు పెట్టుబడి పెట్టవ చ్చు.రూ. 30 లక్షలు పెడితే ఎంత వస్తుంది?ఈ పథకంలో అత్యధికంగా రూ. 30 లక్షలు పెట్టుబడి పెట్టినట్లయితే.. మీకు మంచి ఆదాయం వస్తుంది.వార్షిక వడ్డీ 8.2శాతం వడ్డీ రేటు ప్రకా..రం సంవత్సరానికి రూ. 2,46,000 లభిస్తుంది.ఈ స్కీమ్ వడ్డీ రేటు త్రైమాసికానికి ఒకసారి అకౌంట్‌లో జమ చేస్తారు. అంటే ప్రతి 3నెలలకు ఒకసారి రూ.61,500 మీకు లభిస్తాయి. దీని ప్రకారం చూస్తే.. సీనియర్ సిటిజన్లకు ప్రతి నెలా సుమారు రూ.20,500 స్థిర ఆదాయం లభిస్తుంది.మెచ్యూరిటీ %-% పన్ను మినహాయింపుపోస్ట్ ఆఫీస్ సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ మెచ్యూరిటీ వ్యవధి 5 సంవత్సరాలు. మెచ్యూరిటీ కాలం తర్వాత దీనిని మరో 3 సంవత్సరాలు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం వలన ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపు ప్రయోజనం కూడా లభిస్తుంది.ఈ పథకంలో పెట్టుబడి పెట్టి, ప్రతి మూడు నెలలకు వడ్డీని ఉపసంహరించుకోకుండా ఉంటే.. 5ఏళ్ల తర్వాత మీ డబ్బు సుమారు రూ. 42 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లకు ఆర్థిక స్థిరత్వం కోసం ఇది ఒక అద్భుతమైన ఎంపిక.

# జూ క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్ల వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా




భారతదేశంలో చాలా మంది క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తారు. కానీ చాలా మందికి, క్రెడిట్ కార్డులను ఉపయోగించే వారికి, ఉపయోగించని వారికి క్రెడిట్ కార్డుల పేరు వినగానే వారి మనస్సులలో భయం ఏర్పడుతుంది. క్రెడిట్ కార్డు ఆర్థిక భారాన్ని కలిగించదు. సరిగ్గా ఉపయోగిస్తే మీరు దాని ప్రత్యేక ప్రయోజనాలను పొందవచ్చు. ఈ సందర్భంలో క్రెడిట్ కార్డుపై రివార్డ్ పాయింట్లను ఎలా సరిగ్గా ఉపయోగించాలో వివరంగా తెలుసుకుందాం.క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లను సరిగ్గా ఉపయోగించడం వల్ల ప్రయోజనాలను పొందడం కొంచెం కష్టంగా అనిపించవచ్చు. కానీ, క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లను ఉపయోగించడం అంత కష్టం కాదు. ఈ రివార్డ్ పాయింట్లతో మీరు ఉచిత విమానాలు, ఉచిత హోటల్ బసలు, మరిన్నింటితో సహా అనేక సేవలను సులభంగా పొందవచ్చు.క్రెడిట్ కార్డ్ వినియోగదారులు చేసే అతి పెద్ద తప్పు:క్రెడిట్ కార్డ్ వినియోగదారులు చేసే అతి పెద్ద తప్పు ఏమిటంటే వారి రివార్డ్ పాయింట్లను ట్రాక్ చేయకపోవడం. చాలా మంది క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు వారు ఎన్ని రివార్డ్ పాయింట్లు సంపాదిస్తున్నారో కూడా తెలియదు. వారు తమ అవసరాలను తీర్చుకోవడానికి తమ క్రెడిట్ కార్డులను ఉపయోగించడంపై దృష్టి పెడతారు. కానీ వారికి ఉన్న ప్రత్యేక ప్రయోజనాలను కోల్పోతారు.

# దుమ్మురేపిన మెగాస్టార్ సాంగ్ ఇండియాలో నంబర్ 1 ట్రెండింగ్



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ మీసాల పిల్లతో మెగాస్టార్ చిరంజీవి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ మెలోడీ ఇన్స్టంట్ చార్ట్‌బస్టర్‌గా మారడమే కాకుండా, తెలుగు పాటకు దేశవ్యాప్తంగా అరుదైన ఘనతను సాధించింది. విడుదలైన కొద్ది రోజుల్లోనే, మీసాల పిల్ల యూట్యూబ్ మ్యూజిక్ ఇండియాలో నంబర్ 1 స్థానానికి చేరుకుంది, వరుసగా 13 రోజులు అగ్రస్థానాన్ని కొనసాగించి 37 మిలి యన్లకు పైగా వ్యూస్ సంపాదించింది. ఈ పాట పాన్-ఇండియా సంచ లనంగా మారింది, నేషనల్ మ్యూజిక్ స్టేజ్ పై తెలుగు సినిమాకు ఇది ప్రౌడ్ మూమెంట్. మన శంకర వర ప్రసాద్ గారు పండుగ వాతావరణంలో కుటుంబ భావోద్వేగాలు, వినోదం, నాస్టాల్జియాతో నిండిన ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది. “మీసాల పిల్ల” పాట చిరంజీవి గారి టైమ్‌లెస్ చార్మ్, అద్భుతమైన డాన్స్ మూవ్స్, హ్యూమర్ తో ఆకట్టుకుంటోంది. ఇందులో హీరోయిన్‌గా నటించిన నయనతారతో ఆయన కెమిస్ట్రీ కొత్తదనాన్ని తీసుకొచ్చింది. ఈ పాటలోని ఎనర్జిటిక్ బీట్‌లు సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో అద్భుతంగా సమకూర్చారు. ఉదిత్ నారాయణ్, శ్వేతా మోహన్ వోకల్స్ పాటకు నాస్టాల్జిక్ టచ్ ఇచ్చి అందరికీ ఒకేలా కనెక్ట్ అవుతోంది. ఈ పాటలోని క్యాచీ హుక్ స్టెప్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానులు పెద్ద ఎత్తున రీ క్రియేట్ చేస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ ఈ చిత్రంలో పూర్తి స్థాయి కీలక పాత్రలో కనిపించనుండటం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లోని భారీ సెట్‌పై వేగంగా సాగుతోంది. సాహూ గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతి గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది


# రీ-రిలీజ్‌లో బాహుబలి జోరు

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన విజువల వండర్ బాహుబలి మళ్లీ రీ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. ‘బాహుబలి: ది ఎపిక్’అనే పేరుతో రెండు భాగాలను ఒకే పార్టుగా అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఇప్పటికే ప్రారంభమయ్యి హాట్ కేకుల్లా అమ్ముడవుతుండగా.. రీ రిలీజ్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా ఈ చిత్రం సత్తాచాటుతుంది. బాహుబలి: ది ఎపిక్’ రీ రిలీజ్ వెర్షన్ విడుదలకు ముందే రూ.5 కోట్ల అడ్వాన్స్ బుకింగ్స్ దాటినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇప్పటివరకు రీ రిలీజ్ సినిమా చరిత్రలో అత్యధికంగా బుకింగ్స్ నమోదు చేసుకున్న చిత్రంగా బాహుబలి నిలవబోతుంది. మరోవైపు ఈ సినిమాను కేవలం రీ-రిలీజ్‌గా కాకుండా సరికొత్త అనుభూతినిచ్చేలా మెరుగైన సాంకేతిక హంగులతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఐమాక్స్ () తో పాటు, 4%ణ॰%, డాల్బీ సినిమా వంటి అత్యాధునిక ప్రీమియం ఫార్మాట్‌లలో విడుదల చేయనున్నారు. రీమాస్టర్డ్ పిక్చర్ మరియు సౌండ్ క్వాలిటీతో ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని ఇవ్వబోతుంది. మరోవైపు ఈ సింగిల్ వెర్షన్ సినిమా నిడివి దాదాపు 3 గంటల 44 నిమిషాలుగా ఖరారు చేయగా ఇటీవలే సెన్సార్ కూడా పూర్తి చేసుకుంది. ఇక పదేళ్ల తర్వాత బాహుబలి మాయాజాలాన్ని బిగ్ స్క్రీన్‌పై ఐమాక్స్ వంటి ప్రీమియం ఫార్మాట్‌లలో చూడటానికి ప్రేక్షకులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.



# ఏంటి లిల్లీ ఈ అందాల గోల కంటి చూపుతోనే మంట పెట్టేస్తున్నావుగా

అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ వరసగా సినిమాలు చేస్తూ , సూపర్ హిట్స్‌తో దూసుకెళ్తోంది. టిల్లీ స్క్వేర్ సినిమాలో గ్లామర్ పెంచి, లిల్లీ పాత్రలో తెగ ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ తాజాగా, బ్లాక్ డ్రెస్‌లో తన అంద చందాలతో మాయ చేస్తూ.. కంటి చూపుతోనే సెగలు కురిపిస్తుంది. అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే ఈ చిన్నది తాజాగా అదిరిపోయే లుక్‌లో కనిపించి, తన కిల్లింగ్ లుక్స్‌తో అందరినీ ఆకట్టుకుటుంది. ప్రస్తుతం దానికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయిఅందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే ఈ చిన్నది తాజాగా అదిరిపోయే లుక్‌లో కనిపించి, తన కిల్లింగ్ లుక్స్‌తో అందరినీ ఆకట్టుకుటుంది. ప్రస్తుతం దానికి సంబంధిం చిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి ప్రేమమ్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైన చిన్నది అనుపమ పరమేశ్వరన్, ఈ అమ్మడు మొదటి సినిమాతో మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరసగా ఆఫర్స్ అందుకు ంటూ, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుంది. ప్రేమమ్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైన



చిన్నది అనుపమ పరమేశ్వరన్, ఈ అమ్మడు మొదటి సినిమాతో మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరసగా ఆఫర్స్ అందుకుంటూ, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుంది. తెలుగులో ప్రేమమ్ మూవీతో మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ, ఆ, ఆ సినిమాలో తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత ఉన్నది ఒక్కటే జిందగీ, కార్తికేయ2, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. తెలుగులో ప్రేమమ్ మూవీతో మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ, ఆ, ఆ సినిమాలో తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత ఉన్నది ఒక్కటే జిందగీ, కార్తికేయ2, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. వరసగా బ్లాక్ బస్టర్స్ అందుకున్న కూడా ఈ ముద్దుగుమ్మ మాత్రం స్టార్ స్టేటస్ అందుకోలేకపోయిందనే చెప్పాలి. వరసగా సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ తన ఖాతాలో వేసకుంటుంది. అయినప్పటికీ ఈ ముద్దుగుమ్మకు మాత్రం స్టార్ ఇమేజ్ రాలేదువరసగా బ్లాక్ బస్టర్స్ అందుకున్న కూడా ఈ ముద్దుగుమ్మ మాత్రం స్టార్ స్టేటస్ అందుకోలేకపోయిందనే చెప్పాలి. వరసగా సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటుంది. అయినప్పటికీ ఈ ముద్దుగుమ్మకు మాత్రం స్టార్ ఇమేజ్ రాలేదుఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, బ్లాక్ అండ్ వైట్ జీన్స్‌లో తన అందంతో ఆగం చేస్తూ.. కంటి చూపుతోనే కుర్రకారు మనసుదోచేస్తుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, బ్లాక్ అండజీన్స్‌లో తన అందంతో ఆగం చేస్తూ.. కంటి చూపుతోనే కుర్రకారు మనసుదోచేస్తుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# క్యూట్ నెస్‌తో చంపేస్తున్న భాగ్యం

అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్యా రాజేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తాజాగా ఈ బ్యూటీ ట్రెండీ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకు ంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయం డి.బ్యూటీ ఐశ్వర్యా రాజేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ కౌసల్య కృష్ణ మూర్తి అనే సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. బ్యూటీ ఐశ్వర్యా రాజేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ కౌసల్య కృష్ణ మూర్తి అనే సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు



తెచ్చుకుంది. కౌసల్య కృష్ణ మూర్తి సినిమా మంచి హిట్ అందుకున్నప్పటికీ ఈ బ్యూటికి మాత్రం ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. తర్వాత వరల్డ్ ఫేమస్ లవ్, మిస్ మ్యాచ్ వంటి సినిమాల్లో నటించింది. కానీ ఈ మూవీస్ లో నటించినప్పటికీ అంతగా గుర్తింపు సంపాదించుకోలేదు. కౌసల్య కృష్ణ మూర్తి సినిమా మంచి హిట్ అందుకున్నప్పటికీ ఈ బ్యూటికి మాత్రం ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. తర్వాత వరల్డ్ ఫేమస్ లవ్, మిస్ మ్యాచ్ వంటి సినిమాల్లో నటించింది. కానీ ఈ మూవీస్ లో నటించినప్పటికీ అంతగా గుర్తింపు సంపాదించుకోలేదు. కానీ రీసెంట్‌గా విక్టరీ వెంకటేష్ సరసన సంక్రాంతికి వస్తున్నాం మూవీలో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. కానీ రీసెంట్‌గా విక్టరీ వెంకటేష్ సరసన సంక్రాంతికి వస్తున్నాం మూవీలో నటించి మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. భాగ్యం పాత్రలో , ఒక సాధరణ గృహిణిలా నటించి, ఎంతో మందిని ఆకట్టుకుంది. ఈ మూవీతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ స్టేటస్ సంపాదించుకుంది. ఇక ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీ పలు సినిమాల్లో నటిస్తున్నట్లు సమాచారం. భాగ్యం పాత్రలో , ఒక సాధరణ గృహిణిలా నటించి, ఎంతో మందిని ఆకట్టుకుంది. ఈ మూవీతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ స్టేటస్ సంపాదించుకుంది. ఇక ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీ పలు సినిమాల్లో నటిస్తున్నట్లు సమాచారం. ఇక ఎప్పుడూ ఈ చిన్నది సోషల్ మీడియాలో చీర కట్టులో సంప్రదాయ పద్ధతిలో కనిపించి సందడి చేస్తుంటుంది. కానీ తాజాగా వైట్ కలర్ స్కట్ ధరించి తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతందీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఎప్పుడూ ఈ చిన్నది సోషల్ మీడియాలో చీర కట్టులో సంప్రదాయ పద్ధతిలో కనిపించి సందడి చేస్తుంటుంది. కానీ తాజాగా వైట్ కలర్ స్కట్ ధరించి తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతందీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# బిగ్ బాస్ 9లో రీ - ఎంట్రీ డ్రామా : భరణి తిరిగి హౌస్‌లోకి

బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో గేమ్ కన్నా డ్రామానే ఎక్కువగా సాగు తోంది. ఈ సీజన్ మొదలైనప్పటి నుంచి ఎలిమినేషన్స్, రీఎంట్రీలతో ప్రేక్షకులు గందరగోళానికి గురవుతున్నారు. ఎవరిని ఎలిమినేట్ చేస్తు న్నారో, ఎందుకు తిరిగి తీసుకొస్తున్నారో అర్థం కావడం లేదంటూ షోపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కామన్ కంటెస్టెం ట్లను తీసుకోవడంతో షో స్థాయి పడిపోయిందన్న విమర్శలు కూడా వస్తున్నాయి. ఇక ఈ వారం బిగ్ బాస్ హౌస్‌లో భారీ ట్విస్ట్ చోటుచేసుకుంది. ఆరవ వారం షాకింగ్ ఎలిమినేషన్‌తో హౌస్ నుంచి బయటకు వెళ్లిన భరణి , ఇప్పుడు గోడకి కొట్టిన బంతిలా మళ్లీ హౌస్‌లోకి రీ%-%ఎంట్రీ ఇచ్చాడు. ప్రోమోలో భరణి, హౌస్‌లో అడుగు పెట్టగానే వాతావరణం పూర్తిగా మారిపోయింది. భరణిని చూసి దివ్య నిఖిత పరుగు పరుగున వెళ్లి కౌగిలించుకుంది. ఆమె ఆనందానికి అవధు ల్లేకుండా పోయింది. అయితే తనూజ మాత్రం సైలెంట్‌గా ఉంది. హౌ స్‌లో అడుగుపెట్టగానే భరణి తన స్టైల్లోనే పంచ్‌లు వేయడం మొద లుపెట్టాడు. ఇమ్మానుయేల్‌కి పంచ్ వేస్తూ..“కట్టప్పా..ఇక మనీష్ డైరెక్ట్‌గా కళ్యాణ్‌ని డైరెక్టుగా నామినేట్ చేశాడు. ఆ తర్వాత కత్తి ఇమ్మాన్యుయేల్ కు ఇచ్చాడు మనీష్. ఇమ్మూ ఏమో తనూజని నామినేట్ చేశాడు. చివరిగా దమ్ము శ్రీజ వచ్చి డైరెక్ట్‌గా కళ్యాణ్‌ని నామినేట్ చేసి షాకిచ్చింది. ఇలా ఈ ప్రక్రియ మొత్తం ముగిసేసరికి ఎనిమిదో వారం నామినేషన్స్ లో మొత్తం 8 మంది కంటెస్టెంట్స్ నిలిచారు. కళ్యాణ్, రాము, డీమాన్ పవన్, గౌరవ్, సంజన, తనూజ, మాధురి, రీతూ చౌదరి ఈ లిస్ట్ లో నిలిచారు. వీరిలో అందరికి ఎంతో కొంత బయట ఫ్యాన్ బేస్ ఉంది. కానీ గౌరవ్, మాధురీలకు మాత్రం అంతగా ఆదరణ లేదు. మరి ఈ వారంలో ఎవరు హౌస్ నుంచి బయటకు వస్తారో చూడాలి. చంపేశావ్ కదా అమరేంద్ర బాహుబలిని, ఇప్పుడు మహేంద్ర బాహుబలి వచ్చాడు కట్టప్పా!” అంటూ సరదా పంచ్ వేశాడు. సంజనపై గట్టిగానే విరుచుకుపడ్డాడు. “మీరు నన్ను లయన్ అన్నా, భరణి అన్నా అని పిలిచినప్పుడు నేను సిస్టర్‌లా భావించాను. నేను



ఎవరి దగ్గరా ఫేక్ రిలేషన్స్ మెయింటైన్ చేయలేదు. మీరు సారీ అంటారు, కానీ సారీ చెప్పడంతో సరిపోతుందా?” అంటూ భరణి గట్టిగా ప్రశ్నించడంతో సంజన స్టన్ అయిపోయింది. ఇక మరోవైపు శ్రేష్టి వర్మ కూడా తన దారిలోనే సాగింది. డెమాన్ పవన్‌ను ఉద్దేశిస్తూ .. “నీకు కండబలం ఉంది కానీ బుద్ధి బలం లేదు. నీతో ఉన్న రీతూకి క్లారిటీ ఉంది, కానీ నీకు అస్సలు లేదు” అంటూ గట్టిగా విరుచుకుపడింది. నిఖిల్ %-% తనూజ ఘర్షణ కూడా నామినేషన్స్‌లో హైలైట్ అయింది. కెప్టెన్సీ టాస్క్ సమ యంలో తనూజ ప్రవర్తన నచ్చలేదని నిఖిల్ స్పష్టంగా తెలిపాడు. “మీరు ఏం గేమ్ ఆడారో నాకు కనిపించలేదు” అన్న తనూజకు, “మీరు చూడకపోతే నా తప్పు కాదు కదా” అంటూ నిఖిల్ పంచ్ ఇచ్చాడు. చివరగా “మీ ఫోటో కెప్టెన్సీ బోర్డ్‌లో ఎక్కడ ఉంది?” అంటూ చురక వేశాడు. ఈ ఎపిసోడ్‌తో బిగ్ బాస్ హౌస్ మళ్లీ స్పైసీ టర్న్ తీసుకుంది. ఎలిమినేషన్స్, ఎంట్రీలు, ఘర్షణలతో షో రసవత్తరంగా మారింది. అయితే ప్రేక్షకుల అభిప్రాయం మాత్రం ఒక్కటే .. “ఈ సీజన్ గందరగోళంగా సాగుతోంది, కానీ డ్రామా మాత్రం ఫుల్ ఎంటర్‌టైన్ చేస్తోంది అని అంటున్నారు.

# ఏంట్రా మాకు ఇది శ్రీజ పై బిగ్ బాస్ కూడా వేశాడయ్యా పంచ్

బిగ్ బాస్ సీజన్ 9లో రచ్చ రచ్చ జరుగుతుంది. నిన్నటి ఎపిసోడ్ లో ఎక్స్ కంటెస్టెంట్స్ హౌస్ లోకి వచ్చారు.. ఎక్స్ కంటెస్టెంట్స్ హౌస్ లో ఉన్నవారిని నామినేట్ చేశారు. కామనర్స్ కూడా హౌస్ లోకి వచ్చి హౌస్ లో ఉన్నవారిని నామినేట్ చేశారు. ముందుగా హౌస్‌లోకి దమ్ము శ్రీజ రీఎంట్రీ ఇచ్చింది. దాంతో అందరూ షాక్ అయ్యారు. హౌస్ లోకి శ్రీజ ఎంట్రీ ఇవ్వడంతోనే బిగ్‌బాస్ “ఐయామ్ బ్యాక్.. అలా వెళ్తాను అనుకోలేదు ఇలా వస్తాను అనుకోలేదు”.. అంటూ హౌస్ లోకి అడుగుపెట్టింది. రాగానే ఆమె మధురితో గొడవ పెట్టుకుంది. శ్రీజని చూడగానే కళ్యాణ్ హగ్గు ఇచ్చాడు. దాంతో నేను పొడవడానికి వస్తే నన్ను పొడుస్తున్నారేంటి అంటూ కౌంటర్ వేసింది. దాంతో ఓ క్లారిటీ వచ్చింది.. ఆమె కళ్యాణ్ ను నామినేట్ చేయడానికి వచ్చిందని..వచ్చిన తర్వాత మధురిని కెలికింది శ్రీజ.. ఎలా ఉన్నారు మాధురి గారు



అంటూ పలకరించింది. ఐయామ్ గుడ్.. అని మాధురి అంటే మీ పేరు మాధురి గారా.. మాస్ మాధురా.. రాజు గారా తెలియట్లేదన్నమాట.. అంటే ఏమని పిలవాలా అని.. మళ్లీ పేరు తెలీదని అనుకుంటారు కదా.. అంటూ మధురిని రెచ్చగొట్టింది. దానికి నీకు ఎలా పిలవాలనిపిస్తే అలా పిలవొచ్చు.. అని సమాధానం చెప్పింది. దానికి శ్రీజ మరోసారి మధురిని రెచ్చగొట్టింది. అంటే పేరు తెలియకపోతే అయ్యో నా పేరు తెలీదా అంటారు కదా.. యాక్చువల్లీ బయటికెళ్లి అడిగా చాలా మందిని.. నాకు కూడా ఆమె తెలీదు నీకెలా తెలుస్తుంది అని అన్నారు అందరూ.. అంటూ రెచ్చగొట్టింది. నాకు కూడా నువ్వు ఎవరో ఇంతవరకూ తెలీదు.. అని మాధురి మరోసారి కౌంటర్ ఇచ్చింది. ఇప్పుడు నాతో గొడవపడటానికి వచ్చావా.? అని ఇదే డైలాగ్ రిపీటెడ్‌గా చెప్తారు.. అందరి మధ్యకి వెళ్లి మరీ కావాలని గొడవలు పెట్టుకుంటున్నారు కదా.. అని శ్రీజ అనగానే అవును నా ఇష్టం అది అని చెప్పింది మాధురి. సరే బాండింగ్స్ బావున్నాయా. అని శ్రీజ అంటే దానికి హా చాలా బాగున్నాయి అని మాధురి ఆన్సర్ ఇచ్చింది. గేమ్ ఆడటానికి వచ్చారా.. బాండింగ్స్ పెట్టుకో వడానికి వచ్చారా. శ్రీజ ఆగకుండా మధురితో గొడవపెట్టుకో వడానికి ట్రై చేసింది. అవును బాండింగ్స్ పెట్టుకోవడానికే వచ్చా అంటూ కౌంటర్ ఇచ్చింది మాధురి. మాధురితో అయిపోగానే తనూజతో గొడవ మొదలుపెట్టింది. ఒక పర్సన్ వచ్చి పబ్లిక్ ప్లాట్‌ఫామ్‌లో మిమ్మల్ని క్యారెక్టర్ అసాసినేట్ చేశారు.. లీనియెన్స్ ఇచ్చేస్తున్నావ్.. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు.. ఇవన్నీ ఒక పర్సన్ అన్నారు.. మీరు ఆ పర్సన్ దగ్గరికే వెళ్లి జాలీగా రాజు రాజు అని బాండింగ్ ఏంటో నాకు నిజంగా అర్థం కాలేదు.. ఇంకో పాయింట్ ఉంది.. సపోర్ట్ సపోర్ట్‌తోనే ఎంతకాలం విన్ అవుతారు. మొన్న ఇమ్మానుయేల్ మీరు ఉన్నప్పుడు గేమ్‌లో నేను ఒక ఆడపిల్లని.. నువ్వు తర్వాత అయినా విన్ అవ్వచ్చు నాకు ఇవ్వొచ్చు కదా అని అడిగారు..ఫస్ట్ నుంచి చూద్దాం.. భరణి గారు బెడ్ టాస్క్, వాటర్ టబ్ టాస్క్, ఇమ్మానుయేల్ బెడ్ టాస్క్, నేను ఇమ్యూనిటీ టాస్క్, కళ్యాణ్ అప్పుడప్పుడూ, మొన్న ఇమ్మానుయేల్‌తో నేను ఒక అమ్మాయిని నువ్వు తర్వాత అయినా విన్ అవ్వొచ్చు నాకు ఇచ్చెయ్ అని అడిగారు.. ఎంతకాలం ఇలా సపోర్ట్‌తో ఆడతారు.. మిమ్మల్ని తనూజ అక్క అని ఇప్పుడు అనకపోవడానికి కారణం ఏంటంటే ఇప్పుడు నేను నిజంగా హౌస్‌లో ఉండి మిమ్మల్ని అక్కా అక్కా అంటే మన ఇద్దరం ఫస్ట్, సెకండ్‌లో ఉంటే అక్కా అంటున్నావ్ కదరా టైటిల్ నాకు ఇచ్చెయ్ అని అంటావేమోనని నాకు అసలు అలా కూడా పిలవాలనిపించడం లేదు.. అంటూ తనూజ పై ఎక్కేసింది. బిగ్‌బాస్ రంగంలోకి దిగాడు. శ్రీజ మీరు ఇక్కడికి వచ్చింది నామినేట్ చేయడానికి.. ఆ పని చేస్తే సరిపోతుంది.. అని బిగ్ బాస్ చెప్పాడు. దాంతో ఒకే బిగ్ బాస్ అని వచ్చిన పని చేసింది శ్రీజ. దాంతో నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ , మీమ్స్ చేస్తున్నారు. శ్రీజకు బిగ్ బాస్ కౌంటర్ ఇవ్వడంతో.. అయ్యయ్యో పరువుపోయిందే అని కొందరు, ఏంట్రా మాకు ఇది అని మరికొంతమంది కామెంట్స్ చేస్తున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794